# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




ప్రఖ్యాత గాయని
వాణీ జయరాం
గారి సంగీత
కార్యక్రమం...
వివరాలు..లోపల
చూడండి.

పాఠకులకు
దీపావళి
శుభాకాంక్షలు

TFAS
C/O RAMA K. CHALIKONDA
1650 OHIO AVENUE
NORTH BRUNSWICK, NJ 08902

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit# 55
SOMERSET, NJ

NOVEMBER
1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి 6 నవంబరు 89 సంచిక: 11

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902
తెలుగు కళాసమితి

**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

## మా మాట

ప్రియ పాఠకులందరికీ మా దీపావళి శుభాకాంక్షలు. ఇప్పటికలుగ్గా రకరకాల జ్యోతులతో దీపావళి సంబరాలు అందరూ జరుపుకుంటున్నారు. ప్రతీ నెల వచ్చే మీ తెలుగు జ్యోతి మరిన్ని వెలుగులతో మీ ముందుంచ దానికి మీ అందరి అభిప్రాయాలు మాకు తెలపండి. ప్రతీ నెల, ఏదో విధంగా ఒక క్రొత్త శీర్షికనైనా లేక క్రొత్త రచయితని తెలుగు జ్యోతిలో ప్రవేశపెట్టాలని మా ఆశయం. అందుకు మీ అందరి సహాయం ఎంతైనా అవసరం. అదే విధంగా, జ్యోతి ప్రతీ నెలా మీ ముందుంచ దానికి, ఆర్థికంగా కూడా మీ సహాయం తె.క.స. డిసెంబరు లో జరుగ బోయే వార్షిక సాయంత్రం కార్యక్రమానికి అందరూ వచ్చి, జయప్రదం కావించ వలసిందిగా కోరుచున్నాం.

కె.వి.ఆర్. చారి

### దీపావళి జ్యోతి
[ముఖ చిత్రం]

కలువల కన్నుల్లో
వెన్నెల మతాబులు
దీపావళి దివ్వెల్లో
చుంబనాల జువ్వలు

డా॥ శర్మ

## విషయసూచిక:

మా మాట - - - - - - - - - - - - - - 2
అమెరికాలో బుడుగు ... కథ ... వారణాసి నాగలక్ష్మి ... 3
తగిన శాస్తి ... కథ .... ఎ. రంగ . . . . . . 4
వార్షిక సంబరం ... Programme - - - - - - 5
Telugu Jyothi essay competition .. వివరాలు - - - - - 7
సినబ్బ కతలు .. నామిని సుబ్రహ్మణ్యం నాయుడు .... 8
గుమ్మడి కాయలు .. మల్లెపువ్వు ... రావికొండలరావు ... 9
Telugu Jyothi questions of the month .. K.V. Rao .. 11
[illegible] .. మినికథ .. ఎ. రాజశేఖర శర్మ ... 11
కన్నుకరగిన నక్షత్రం - కథ ... టి.పి. శాంతకుమారి ... 12
[illegible] ... బంగారు సరోజినీ దేవి . . . . . . . 13
తెల్లవారింది .. బహుమతి కథ .. దంతుర్తి రామచంద్రమూర్తి ... 15
పసుపు-పారాణి .. కథ ... కె. సరోజ . . . . . . . 17
ఇందుప్రియ .. సీరియల్ .. పాడిబొట్ల విజయలక్ష్మి ... 23
జ్ఞాననేత్రం .. కథ ... సత్యం శంకరమంచి . . . . 27
బాలుగలిగాక భర్తపని ... రావిపూడి యజ్ఞేశ్వరస్వామి ... 29
త్యాగరాజు ఘనరాగ పంచరత్నాలు .. రాణి అంబారావు ... 31
MATRIMONIAL - - - - . . . . . . . . . 35
Answers to Telugu Jyothi 20 Questions - - - - 36
తెలుగు జ్యోతి తెలుగు టైప్ రైటర్ - - - - - - . . 37
Answers to the question of the month - - - 37

ఇంకా కవితలు, హాస్యపు జల్లులు, విశేషాలు, కథనాలు, కార్టూన్లు — మరెన్నో మనోరంజకమై, ఉల్లాసపరిచే అంశాలు..

*EDITORIAL COMMITTEE:* *Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*

*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*

ముఖ చిత్రం
డా॥ తాడికొండ శివకుమార శర్మ
న్యూబ్రున్స్‌విక్ - NJ.

The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

# మిని కథ

## అమెరికాలో బుడుగు

కాలిఫోర్నియాలో ఒక యూనివర్సిటీ ప్రొఫెసర్ రామం. ఆయనకి ఇద్దరు పిల్లలు ఆనంద్, కాత్యాయిని. కాత్యాకి అయిదేళ్ళు నిండాయి.

ఒక రోజు వాళ్ళింటికి ఒక తెలిసినాయన వచ్చారు. అప్పుడు రామం ఇంట్లో లేరు. ఆయనకోసం నిరీక్షిస్తూ, ఎదురుగా బొమ్మల పుస్తకం చూస్తూ కూచున్న కాత్యాని చూశారు. "నీ పేరేమిటి?" వగైరా ప్రశ్నలు వేశాక "వాడ్డాయు వాంట్ టుబి?" అనడిగారాయన. అప్పటిదాకా అలాంటి ప్రశ్న కాత్యని ఎవరూ అడగలేదు! కళ్ళు పెద్దవి చేసి "యు మీన్?" అనడిగింది.

"ఐ మీన్... వాడ్డాయు వాంట్ టుబి వెన్ యు గ్రో అప్?"

తెలివితేటలు కొంచెం ఎక్కువ మోతాదులో వున్న కాత్య 'ఓహో! పెద్దయ్యాక ఏం కావాలనుకుంటే అది అవచ్చన్నమాట' అనుకుంది. పెద్దయ్యాక ఏమవాలో కాత్యా నిశ్చయించుకునే లోపే రామం తిరిగి రావడం, స్నేహితులిద్దరూ పనిమీద వెళ్ళిపోవడంతో కాత్యాకి సమాధానం చెప్పే అవకాశం రాలేదు.

తర్వాత చాలాసేపు ఆ విషయమే ఆలోచించింది కాత్యా. బొమ్మల పుస్తకం ముందుకీ వెనక్కీ తిరగేసి, 'ఐ వాంటు బీ ఎ కాట్' అనుకుంది. రామం తిరిగి వచ్చాక ఆయన ఒళ్ళోకెక్కి "పపా! ఐ వాంటు బీ ఎ కాట్" అంది. ఏదో పనిలో వున్న ఆయన "ఐసీ! వౌ నైస్!" అనేసి పనిలో పడిపోయారు.

మర్నాడు ఇండియానుంచి రామం దగ్గరి స్నేహితుడొకాయన మొదటిసారిగా అమెరికాకి వస్తూ వాళ్ళింటికి వచ్చారు. ఆయనకూడా తనను 'వాడ్డాయూ వాంట్ టుబి?' అనడిగితే ఏం చెప్పాలో తెలుసు కనుక ఆయనా ప్రశ్న అడిగితే బావుండు నన్పించింది కాత్యాకి. ఆయన చాలా ప్రశ్నలడిగారు. కాని, ఆ ప్రశ్న మాత్రం అడగలేదు. చాలాసేపు నిరీక్షించి చివరికి "వాడ్డాయూ వాంటు బి?" అని తనే అడిగింది ముద్దు పలుకులతో.

ఆయన ఆశ్చర్యపోయి "వాట్?" అన్నారు.

"ఐమీన్ వాడ్డాయూ వాంటుబి వెన్ యు గ్రో అప్" అంది కాత్యా కళ్ళు విప్పార్చి ఆయన్నే చూస్తూ.

"అయామాల్‌రెడీ ఎ గ్రోనప్?" అన్నారాయన కాత్యాని వింతగా చూస్తూ.

కాత్యాకి అర్థం కాలేదు. ఈయనకి ఇంకేమీ అవాలని లేదు కాబోలు అనుకుని "ఐ మీన్... వాట్ బీస్ట్ డుయు వాంటుబి?" అంది.

ఆయన ఆ పాప 'బాడ్ మానర్స్'కి చాలా నొచ్చుకుని "అయ్ డోంట్ అండర్‌స్టాండ్ యు" అని అటుగా వచ్చిన కాత్యా తల్లితో "మీ పాప ఉద్దేశ్యం నాకర్థం కాలేదు" అని తమ సంభాషణంతా చెప్పారు.

"షీఈజె నాటీకిడ్" అని ఆవిడ కాత్యాని కోప్పడ్డారు.

కాత్యాకి చాలా కోపం వచ్చింది. 'పెద్దయాక ఏం కావాలనుకుంటే అది అవచ్చని చాలా మంది పెద్ద వాళ్ళకి తెలీదు కాబోలు! అందుకే వాళ్ళు మనుషులుగానే వుండిపోతున్నారు' అని అర్థం చేసుకుంది చివరికి.

—వారణాసి నాగలక్ష్మి




హాస్యప్రియ

### శవరంజని

ఓ అమెరికా భాగ్యవంతుడు వీలునామా రాస్తూ తన అంత్యక్రియలప్పుడు తప్పని సరిగా బ్యాండు మేళం పెట్టాలన్నాడు.

"చిత్తం తమరా సందర్భంలో ఏ పాట వినదల్చుకునారో కూడా చెబితే, ఆ పాట కూడా రాస్తాను" అన్నాడు అతి వినయంగా వీలునామా రాస్తున్న ప్లీడరు.

### తేడా లేదు గురూ!

చాలా పెద్ద అయ్యాక అనుకోకుండా చిన్నప్పుడు చదువు చెప్పిన మాష్టారు కనిపించారు.

"మాకు చిన్నప్పుడు హిస్టరీ, ఇంగ్లీషు చెప్పేవారు" అని పక్కనున్న మిత్రుడికి పరిచయం చేశాడు పూర్వ విద్యార్థి.

"అవును. ఆ రెంటికీ తేడా ఏమిటో బోధపడేలా చెప్పలేకపోయాను" అన్నారు మేష్టారు నిర్లిప్తంగా.

"ఏమండీ! అబ్బాయి ఆఫీసుకు వెళ్ళేటప్పుడు ఫేన్ శుభ్రం చేయించమని మరీమరీ చెప్పి వెళ్ళేడండి! 'వేసుకోవటమే కాని శుభ్రం చేయించడం తెలీదా?' అంటూ ఎగిరెగిరి వెళ్ళేడు. ఓ మారు ఆఫీసుకు వెళ్ళి ఎలక్ట్రీషియన్‌ని రమ్మనండి. కాస్తంత శుభ్రంచేసి పెడతాడు" అంది శేషమ్మగారు భర్త పరంధామయ్యగారితో.

"ఏదైనా రిపేరువుండి చెయ్యమని చెప్తే 'డ్యూటీ'లో వుంటే వస్తారుకాని మన సొంత పనికి పిలిస్తే రారు. మనమే శుభ్రం చేసుకోవాలికాని".... అన్నారు పరంధామయ్యగారు. "సరే! ఆ ఫేను విప్పటాలు, బిగించటాలు వస్తే లేనిదేముంది? సొంతపనయినా ఫరవాలేదు. కాఫీకి టిఫిన్‌కి డబ్బులిస్తామని బతిమాలుకుంటే వాళ్ళే వస్తారు. ఒక్క ఘడీ చేసిపోతారు. ఏ భోజనానికో వెళుతున్నపుడు పిలవండి. ఎవరో




ఒకరు రాకపోరు." అంది బతిమాలుతున్న ధోరణిలో. శేషమ్మగారు.

"అలాగే పిలుస్తాను. పిలవటానికి నా అభ్యంతరం ఏమీలేదు. వచ్చి చేస్తే చేస్తారు. లేకపోతే లేదు. రెండు రూపాయలు సిద్ధంగా మాత్రం ఉంచుకో!" అన్నారు పరంధామయ్యగారు.

"ఇది మరీ బాగుంది. నాదగ్గర ఏమీ లేవు. నెలాఖరు కూడానూ! బదులిచ్చే శాంతమ్మ పెళ్ళికి వెళ్ళిపోయింది. పక్కింటి సావిత్రమ్మ పొరపాటున కూడా పైసా అప్పు ఇవ్వదు. ఇచ్చినా పీకమీద కూర్చుంటుంది. మీ దగ్గరుంటే ఇవ్వండి" అంది దబాయింపుగా. శేషమ్మగారు.

"ఉంటే ఎందుకివ్వనే! శాంతమ్మగారు ఇవ్వకపోతే. మరో బామ్మగారి దగ్గర పట్రా తర్వాత ఇచ్చేద్దాం" అంటూ పరంధామయ్యగారు గింజుకున్నారు.

"సరే! వెళ్ళండి. వెళ్ళి పిలుచుకురండి. అలాగే బామ్మగారిని అడిగి తెస్తాను. తప్పుతుందా మరి" విసుక్కుంటూ అంది శేషమ్మగారు.

పరంధామయ్యగారు వాలుకుర్చీలోంచిలేచి డైరీని శ్రద్ధగా పెట్టెలో పెట్టి తాళం కప్ప తగిలించి కుర్చీ ఎత్తేసి వీధిలోకి వెళ్ళేరు ఎలక్ట్రీషియన్‌ని పిలవటానికి

ఆయన వీధిలోకి వెళ్ళగానే శేషమ్మగారు వీధి తలుపులు వేసి. ఆయన పెట్టె తెరచి డైరీతీసి. డైరీ చూసింది ఏదో అనుమానం రాగా! మధ్య పేజీలలో మడతపెట్టిన పది రూపాయల నోటు ఒకటి. రెండు రూపాయల నోట్లు ఐదు. మొత్తం 20 రూపాయలు జాగ్రత్తగా మడతపెట్టి దాచబడి వున్నాయి. శేషమ్మగారికి ఒళ్ళు మండిపోయింది ఒక్కసారి. వెంటనేరెండురూపాయల నోటు ఒకటి తీసి మిగతావి యధాతథంగా వుంచేసి డైరీ మూసేసి. పెట్టెలో పెట్టేసి కప్ప తగిలించేసింది. తీసిన రెండు రూపాయలూ మాత్రం కొంగున ముడేసుకుంది.

మరో గంటలో ఎలక్ట్రీషియన్ రావటం ఫేను విప్పి శుభ్రం చేయటం. మళ్ళా బిగించటం కూడా జరిగిపోయింది. ఎలక్ట్రీషియన్ తిరిగి వెళ్ళిపోతున్నప్పుడు పిలిచి రెండు రూపాయల నోటు చేతిలో పెడుతూ.

"కాఫీ తాగు నాయనా! పిలవగానే వచ్చేవు" అంది శేషమ్మగారు కృతజ్ఞతగా!

"వద్దండీ...." అతను మొహమాటపడిపోయేడు.

"పెద్దదాన్ని చెపుతున్నాను ఏదోనాళ్ళకి కొలదీ ఇచ్చేను సంతోషంగా తీసుకో!" అంటూ బలవంతపెట్టగానే ఎలక్ట్రీషియన్ ఆ రెండు రూపాయలు తీసుకుని వెళ్ళిపోయేడు.

అతను వెళ్ళిపోయాక "నేనీ రెండు రూపాయలు బామ్మగారిని అడిగి తెచ్చాను. అడగ్గానే ఇచ్చింది. మనం వెంటనే ఇచ్చేస్తేనే బాగుంటుంది. మర్యాదగా! ఎలాగో అలా తెచ్చి ఇచ్చేయండి ఆ రెండు రూపాయలు. బదులు తీర్చేస్తాను. అది మీరు పడుకునే గదిలో మీరు వేసుకునే ఫాను." అతని బాధ్యతని గుర్తు చేస్తూ అంది శేషమ్మగారు ఒత్తిడిగా.

ఇక ఆవిడ ఎలాగ ఊరుకోదు. సాధించిపోస్తుంది ఈ రెండు రూపాయలకోసం బతకనివ్వదు. డైరీలోంచి రెండు రూపాయలు తీసి ఇచ్చేస్తే ఆవిడపోరు వదిలిపోతుంది అనుకుంటూ పెట్టె తీసి డైరీని తీసేరు. రెండురూపాయలు గల్లంతు "రెండు రూపాయలు తీసేవా డైరీలోంచి?" గట్టిగా అడగబోయి- చటుక్కున దొంగకి తేలుకుట్టినట్లు అయి నోరు నొక్కేసుకుని. మరో రెండు రూపాయల నోటు తీసి శేషమ్మగారికిస్తూ—

"ఇందాక రాఘవయ్యగారి దగ్గర అడిగి తీసుకున్నాను నీ పోరు పడలేక" అంటూ అందించేరు. పచ్చివెలక్కాయ గొంతులో అడ్డుపడినట్లయింది ఆయనకి.

"రెండు రూపాయలకోసం చూసుకుంటేమాయలమారి మొగుడికి నాలుగు రూపాయలు లాస్. తగిన శాస్తి జరిగింది. అనుకుంటూ తృప్తితీర ఆనందించింది లోలోపల

## ఆధునిక కవిత్వం

మంచం ఆది శేషువు
లంచం కామ ధేనువు
మంత్రి మహా విష్ణువు
మంతనాలన్నీ
రంభా సంభోగాలే
వెరసి రాజకీయం!

కవి కంసాలి
కవిత్వం కాసులపేరు
అందు
ముందు
విందు
పొందు
పొందు పర్చి
మంత్రిగారికి అంకితం
వెరసి సాహిత్యం!!

ప్రమోషన్
పొజిషన్
పర్మిషన్
కుంభకోణాల్లో
కమీషన్
వెరసి
పరస్పర ఫలితాల పట్టిక!!!

— దొప్పల అప్పలరాజు
VISAKHAPATNAM, INDIA



# Vani Jairam



***ACCOMPANIED BY***

A. Appalaraj -*Harmonium*
K. Dattatray - *Tabla*
S. Krishnamurthy - *Violin*
S. Pradeep - *Dholak*
N.Thirumuruganathan - *Key Board*

*****

**Hickman Hall Rm. 138**
Rutgers University
Douglass Campus
New Brunswick, NJ
**Suggested donation: $20, $15, $10**
**Students $10, $8, $5**

*****

## The Critically Acclaimed Cinema Playback Singer & Classical Music Prodigy

Vani Jairam was a child prodigy who studied classical music and picked up with ease the most difficult of compositions. Vani later started her career as a Cine Play Back Singer and won 5 awards for the immortal song,*"Bole Re Papi Hara"* including the **Tansen Award**. Vani received the **President's Award as Best Female Playback Singer** for her song *"Ezhu Swarangalukkul"* as well as a **National Award** for her ever lasting classic *"Sankarabharanam"*. She has been honored with many **State Awards,** and the **Filmfare Award as the Best Female Playback Singer** for her renderings in the film*"Meeraa"*. These are just a few awards she received while recording **7000 film songs** in several languages including Hindi, Marathi, Gujarathi, Marwari, Bhojpuri, Bengali, Oriya, Tamil, Telugu, Kannada, Malayalam and Tulu. This year Vani was invited to perform for the **Prime Minister of India** for the Nehru Centenary Celebration in Delhi.

## Sunday, December 3, at 3:00 pm

**The program is songs in various regional languages.**

**For information:** Dr. M. D. N. Rao, 201-627-8245/8491 • Ramakrishna Chalikonda, 201-937-6991
Shanu Kripalani, 201-254-1249 • Ambika Sukumaran, 201-254-0082

**Sponsored by**
***Telugu Fine Arts Society, Indian Association of East Brunswick & TANA In Cooperation with Arsha Vidya Gurukulam,*** An Institute for Vedanta and Sanskrit Studies in Saylorsburg, PA.

తెలుగు వారి కోసం ప్రత్యేకంగా

# TASNEEM, M.D.

## PEDIATRICS

Infants, Children And Adolescents

OFFICE HOURS BY APPOINTMENT

136-30 SANFORD AVE., SUITE. B
FLUSHING, NY 11355

(718) 358-3100

---

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS
IMPORTER

C^LL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

---

## BOJEDLA & COMPANY
PUBLIC ACCOUNTANT

| | |
|---|---|
| Corporate Taxes | Partnership Taxes |
| Individual Taxes | Investment Analysis |

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

---

RK VIDEO DUB
PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

***SPECIAL OFFER***

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650, Ohio Avenue, New Brunswick, N.J. 08902

తెలుగుకళాసమితి

## ESSAY COMPETITION FOR HIGH SCHOOL STUDENTS

The Telugu Fine Arts Society is conducting an essay competition in English, for children studying in high schools, grades 9 to 12 in USA and Cànada.

The subject for the essay is "ROLE OF ASIAN INDIAN YOUTH IN THE NORTH AMERICAN SOCIETY".

The following prizes will be awarded :
One First prize : worth $ 500 : donated by Prakash of Jewels India
Two Second prizes : worth $ 300 each : One donated by Prakash of Jewels India, New York, and one by Morristown Telugu School, New Jersey.
Two Third prizes: worth $ 200 each : One by Prakash of Jewels India, New York and one by N K Lakhani.
Four Consolation prizes : worth $ 100 each : Three donated by T.F.A.S., and one by NEWS INDIA, New York.
ONE FREE AIR TICKET ( TO AND FRO) TO NEW YORK FOR A TOP PRIZE WINNER by Skyline International Travel Corp.

ADDITIONAL PRIZES/PRIZE MONEY MAY BE ADDED LATER ON.

The essay will be neatly typewritten, double spaced and not to exceed 1000 words (1000 words). Name of the student, date of birth, social security number, the grade the school and the home telephone number shall be provided on a separate sheet.

The essay shall be the original work of the participant and shall be authenticated by their school teacher/official seal.

Telugu Fine Arts Scoiety thanks the following people to be the honorary judges for this competition : Professor Jagat Motwani, Dr Jyothi Barot, Dr Kala Iyengar, Dr Ramesh Diwan, Professor Sushila Gidwani.

There is an entry fee of US $ 5.00. The checks shall be made to "TFAS Essay Competition 1989". The entries with the checks shall be addressed to : Mr Sapan Polepalli, TFAS Essay Competition Co-ordinator, 11 Patterson Court, Holmdel, NJ 07733, and post-marked, by NOVEMBER 27th, 1989. The prize winners will be announced by January 15th, 1990 and the prizes will be distributed at a special function during the last week of January 1990. in New York. For details, please call Sapan at (201) 264 7422.

TFAS thanks the follwoing people who have contributed liberally for this program : John (NEWS INDIA), Sriram B Bagla, Livingston Paediatrics, Kamala Enterprises, Rawipudi Subba Rao, Balaji Sarma Foundation, Radhika Nagubandi, Brunda Kosuri, Janani Krishna, Koteswara Rao Pannaganti, Bhoosa Malliah, Babu R Rao and many others for their silent contributions.

T F A S APPRECIATES ANY HELP YOU CAN OFFER !

PLEASE ENCOURAGE YOUR CHILDREN AND YOUR FRIENDS' CHILDREN TO PARTICIPATE

# సినబ్బ కతలు

నామిని సుబ్రహ్మణ్యంనాయుడు

## మాయింటి తీగూర ఇజీకోల్లు పొరుగింటి పుల్లగూర

నేనే ననుకుంటే మానాయిన నాకన్నా పసిపిల గోడుగా తయారైనాడు. మిట్టూరు నుంచి మూడు మైళ్ళకా పక్కనుండే యెంగటాపరం అయిస్కూలుకు పోయ్ ఏడో తరగతి చదివే నేను - మా అమ్మ కేరీర్లో ఏమి పెట్టిస్తే దాన్ని ఎత్తకపోయ్ - నోటి మాట ఎత్తకుండా తింటా వుండాననుకో. నన్ను చూసయినా మా నాయిన బుద్ధి తెచ్చుకోని మాయమ్మ ఏమి పెడితే అది తినేసి, పీట మింద నుంచి పైకి లేచి తేపుకుంటా పోవద్దా? (దొంగనాకొడుకుని, కత కోసరమని ఈ మాదిర్తో ఇక్కడ రాస్తుండానే గాని తిండికాడ, నీళ్ళ కాడ నేను మా అమ్మను ఎన్ని ఉరిబాదలు పెట్టలేదు? అవన్నీ మళ్లెప్పుడన్నా చెప్తాలే!)

మా నాయిన తిండికాడ కుచ్చుంటే చాలు, మొకం మటమటలాడించే వోడు. సంగటి ముద్దలో నుంచి ఒక్కొక్క కవణాన్నే తుంచుకోని, కూరలో అద్దుకోని-బలంతంగా మాత్తర్లు మింగినట్లు మింగేటోడు. మాయమ్మ "ముండ మొకం యెదవా, తిండిని ఎంత ఇష్టింతో తినాల. అంత కష్టింతో తింటే అది ఒంట బడితిందా?" అని తిట్టేది మా నాయిన్ను. మా పాపిష్టోడు, పుల్లంగా కారంగా వుప్పంగా ఎంతో జెమ్మా చారంగా వుండే కూరను పట్టుకోని, "చవ్వంగా వుండాది, దీంట్లో నాలుగు వుప్పురాళ్ళు కూల్చేయ్" అనే వాడు. ఈ మాటకు మాయమ్మ నాకల్లా జూసేది. నేను తింటా వుండి నోడినల్లా పైకి లేచి మా నాయిన యెంటికల్ని చేత్తో పట్టుకోని, "అఱైట్టుగా వుండే కూరను బట్టుకోని వొప్పీరం జెప్పతావా? నోరు మూస్కోని గమ్మున తింటావా ఏమి జెస్తావు? అమా, అందుకో కట్టె—" అని బెదిలించేవాడ్ని. మాయమ్మ దయదలిచి కట్టె అందుకోకుండా, "ఆ జుట్టు వొదులురా సామీ, లేచి పూడవబోతాడు కూడు తినకుండా!" అని మాట్లాడేది. మా నాయిన నాతో (తగరారు) పెట్టుకుంటే సంగటి కూడా దొరకదని తెలిసి "ఒరే, సిన్నయిలూ! మీ వొదినోళ్ళింటికాడ అంత కూర యేగించుకుని రాబో. నేను తినలేను ఈ నాశినాన్ని!" అనన్నాడు ఒద్దికగా. ఇంక ఆ మొగోడ్ని ఏమి జేసేది చెప్పండి? నేను మా నాయిన జుట్టొదిలేసి మా వొదినోళ్ళింటికి గిన్ని ఎత్తుకొని పోయ్నాను. ఆ రోజు మా వొదినోళ్ళది బెండకాయ పూరుబిండి. పిడికిడు పూరు బిండిని వెయ్యించుకొని, ఈదిలోకి వచ్చి అంత నాలిక మింద యేసుకుందును గదా - థూ నాశినం -అనే సైపులో వుండాది ఆ పూరుబిండి. దాన్నెత్తకొచ్చి రాంగానే మాయమ్మగూడ దాన్నంత నాలిక మింద యేసుకోని నా మాదిర్తోనే అనింది. "మనకా పూరు బిండి థూ నాశినం, మీ నాయినకు అదే గదా తిరమల కొండ లద్దు. వూళ్లోళ్లు చేసిన ఏ కూరన్నా అంతే ఆ ఈనపు మొగోడికి. వోడి గుంతలో యెయ్దాన్ని" అని మా అమ్మ అనంగానే నేను ఆ పూరుబిండిని మా నాయిన గిన్నిలో యేసినాను. నేనూ మా అమ్మ ఎందో పనుండి పెళ్లోకి పోయ్ వచ్చి చూద్దుము గదా- మా నాయిన గిన్నెలో ముద్ద వుడీస్ అయి పొయ్యుండాది. మా నాయిన గిన్నిని, చెయ్యిని మార్చి మార్చి జాముసేపు నాకతా వుండి పోయ్నాడు.

మాయమ్మ మా నాయిన్ని పొడుగ్గా చూస్తా "ఆ మాత్రం తిండి ఈ ఇంట్లో కూరతో తినుంటే! నాకు అంతకు మించి ఏమి గావాల! అంతా నా జల్మ రాత, ఆ తల్లి (మా వొదిన) జేసుకున్న పుణ్యం" అనింది వొళ్ళు మరిచిపోయ్. దీనికి మా నాయిన నవ్వు మొకంతో, "ఆ మాదిర్తో కూరలు జేసేది నేర్చుకో. బెండకాయి పూరు బిండి నువ్వూ నూరతావు. ఏమిటికి, కుక్కలకు యెయ్యనా!" అనేసి పెళ్లోకి బోయ్ నాకిన చెయ్యిని నాకతానే కడుక్కున్నాడు. ఇంకొంచేపు తాలినాక మా వదిన గోడకాడికి వచ్చి , "సినబ్బా! మీదేమి కూర?" అనడిగింది. నేను ఆ మాటతో గూడా, మా అమ్మ చేసిన చేమగెడ్డల పులుసును యేసకపోయ్ మా వొదినకిస్తే - వాళ్ళు లొట్టలేసుకుంటూ తినేసినారు. మాయమ్మ చేమగెడ్డల తోలు తీసేసి, చింత పులుసు దండిగా పోసి నెంబర్ వన్‌గా చేసింది ఆ కూరను. కోడి గుడ్ల పులుసు ఆనాటి మా చేమ గెడ్డల పులుసు కాళ్ల సందన దూరినా పనికొచ్చుండదు. ఆ కూరే మా నాయనకు సగించలేదంటే ఇంక మాయమ్మ ఏ బాయిలోకి పోయి దూకితే కర్మాలు తీరును?

ఒక పూట అని గాదు, దినానికి మూడు పూటలుంటే మూడు పూటలూ మా నాయినతో ఈ మాదిరిగా - మా అమ్మ గాబట్టి యేగులాడిందిగాని ఆ సీతమ్మ తల్లి అయినా కుండాజట్టి మా నాయిన మొకాన వొక్కలేసేసి పుట్టింటికి పూడి సుంటింది.

మేము చేమగెడ్డల కూర జేసిన మూడు నెలలకేమో మా వొదిన అదే చేమగడ్డల కూర జేసింది. మేము నిజింతోనే మా వొదిన ఆ నాడు జేసిన బెండకాయి పూరుబిండి చేసినాము. మా నాయినకు సంగటి ముద్ద యేసి, పిడికిడుతో పిడికిడు బెండకాయ పూరి బిండి యేస్తే, గిన్ని ముందర కూచ్చుని పక్క చూపులు చూస్తాడేగాని కవణం ఎత్తుకోని మింగడే! నేను కూరగిన్ని ఎత్తకపోయ్ వా వొదినోళ్ళింటికాడ నుంచి చేమగెడ్డల పులుసు ఎత్తకొస్తే మా నాయిన, "కూర నోటికి ఎంత రుసిగా వుండాది!" అని ఇచ్చిత్రపోయి రెండు ముద్దలు మింగేసి మంచంమింద చేరినాడు. ఇంక ఈ కడుపు మంటకు మేము యాడబోదుము?

ఇది జరిగిన నాలుగు నాళ్లకు నాకు ఒక అయిడీ వచ్చింది. 'ఈ ముండ మొకం యెదవతో యిట్టగాదు, యింగ ఈ అయిడీని అములులోబెట్టి తీరాల్సిందే!' అని ప్లాను యేసుకున్నాను. ఒక రోజు మా అమ్మ బలే దరిద్రపు కూర జేసింది. గబగబా అన్ని నీళ్లల్లో బీర కాయిలు కోసి వుడకబెట్టి, అన్ని శెనిగ్గింజలు కొట్టి తియ్యంగా చేసింది. ఆ కూరతో నేనే ఒక్క కవణాన్ని తినలేక పోయ్నాను. మా అమ్మకు జరగదు గాబట్టి అరముద్ద తినేసి చెయ్యి కడుక్కునేసింది. మా అక్క అంత వూరిగాయ వూటతో తినిన సాంగింజేసింది. యింగ కాసేపిట్లో అనగా మా మగమకారాజు మంచం మింద నుంచి తిండికి దిగబోతాడు.

ఆ రోజు మా వొదిన ( మా పెద నాయిన కోడాలు వొంకాయ పుల్లగూర చేసింది. దాన్ని కూర గిన్నిడుతో కూర గిన్నిడు కూర యెయ్యించకొచ్చి పెట్టినాను. ఆ కూర బ్రమ్మాండంగా వుండాది.

మా నాయిన, "సినబ్బా! మనది ఏమి కూర నాయినా!" అనడిగినాడు.

నేను తడుముకోకుండా, "వంకాయ పుల్లగూర గదా!" అనేసినాను.

మా నాయిన యదాపకారం! "బలే తేమగా వుండబోతింది!" అని యెక్కిరిస్తా వచ్చి పీట ముందర కూచ్చున్నాడు. మాయమ్మ గిన్నెలో ముద్ద సంగటేసింది. నేను వంకాయ పుల్లగూరను మా నాయిన గిన్నెలో యేసినాను. మా నాయిన ఒక్క సంగటి కడిని వంకాయ పుల్లగూరతో అద్దుకొని నోట్లో పెట్టుకొని, "థూ నాశినం!" అనేసి "పక్కింటోళ్ళ కూరేమి!" అనన్నాడు. నేను "బీరకాయ తియ్యగూర. యెయ్యమంటావా?" అనన్నాను.

"వుంటే యెయ్!" అనన్నాడు. మా నాయిన ఆత్రం ఆత్రంగా.

మా బీరకాయ తియ్యగూరను ఎత్తకపోయ్ గిన్నెలో యేస్తే నాకి నాకి నిమిసంలో ముద్ద తినేసి రెండో ముద్ద కోసరం మాయమ్మకల్లా ఎగజూసినాడు.

మాయమ్మ రెండో ముద్ద యేసింది.

మా నాయిన సగించినట్లు తింటా తింటా, "ఇదీ కూరంటే! నోటికి ఎంత రుసిగా వుండాది! నీ జల్మలో ఇటుమంటి కూర చేసుందువా?" అనన్నాడు.

మా అమ్మ, "నిజమేలే, యింగలెయ్, నీ ముండ మొకాన ఎండ కాసింది గాని!" అనింది నవ్వు మొకంతో!

ఆ రోజు మాయమ్మ, మాయక్క, మాయన్న, నేను నవ్విన నవ్వును యింగ ఏ జల్మలో నవ్వబోతాము?

---

## విలపిస్తున్న సన్నాయి

గుండెలవిసేలా
సన్నాయి అతి దీనంగా
పొట్టకూటి కోసం,
ఆకలి వాయిద్యంగా
పేద కళాకారుడి పేగుల్లోంచి
రాగం తానం తానే పల్లవిగా,

హార్మోనియంపై ఎముకల పోగు
నిరామయంగా నిరాసక్తంగా
సన్నాయి అర్ధాంగిగా
మైమరపించే దేహం తర్లీనత
ఆ క్షణం యాతనలోంచి విముక్తి
ఫలితం
ధూళిలో తారట్లాడుతున్న పసిపాప!

బస్సు స్టాండ్ పక్క
సన్నాయి రాగం ఎదుట
పేడ-చెత్తకుండి సాన్నిధ్యంలో
పరిచిన జీవితం గుడ్డ పేలికపై

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక వారి సౌజన్యంతో.

# మళ్ళీ చెప్పిన కథలు



రావి కొండలరావు

## గుమ్మడికాయలూ మర్రిపళ్ళూ

తన బంధువుల యింట పక్క గ్రామంలో గృహప్రవేశం వుంది—తను వెళ్ళాలి! ఎండాకాలం అని చూస్తూ కూచుంటే కుదురుతుందా— బయల్దేరాలి— అని గట్టిగా అనుకున్నాడు ఓ బ్రాహ్మడు. పైన అంగవస్త్రం వేసుకుని, ఇంటి గుమ్మం దాటాడు. ఏదో మించిపోతున్నట్టు ఎండ పైపైకి ఎగబాకి వచ్చేస్తోంది. చలి గిజగిజలాడించేస్తూ వుంటే నదిలో దూకేవాడు. ఎలా తెగించి దూకుతాడో, అలా దిగిపోయాడు బ్రాహ్మడు ఎండలోకి. నడుస్తున్నంత సేపూ ఎండని శపిస్తూనే వున్నాడు అతని శాపానికి ఆ ఎండ బెదరలేదు సరికదా, ఎక్కువ కాసాగింది; ఎక్కువ కాయసాగింది! కొంతదూరం వచ్చేసరికి, అతనికి శోష వచ్చేసింది. కాస్సేపు ఏ నీడనైనా విశ్రమిస్తేగాని, ముందంజ వెయ్యలేననుకున్నాడు. బ్రాహ్మడు చేసుకున్న పుణ్యాలు పండాయి. ఎదురుగా పెద్ద మర్రిచెట్టు కనిపించింది "ఆహా! నా భార్య నోములు ఫలియించెన్!" అనుకున్నాడు చెట్టు కింద ముందు కూలబడి, తర్వాత చతికిలబడి, అంగవస్త్రంతో తల, ఒళ్ళూ తుడుచుకుంటూ వుంటే, అతని దృష్టి పక్కనే పాకుతున్న ఓ గుమ్మడిపాదు మీద పడింది. ఆ పాదుకి అంతంత కాయలున్నాయి వాటివేపూ మర్రిచెట్టు వేపూ కళ్ళు సారించి చూసి, బ్రాహ్మడు నవ్వుకున్నాడు.

"వీటిని పుట్టించినవాడు బ్రహ్మదేవుడు. అతనికి నాలుగు తలకాయలు. ఏమిటి లాభం— సరైన తెలివితేటలు లేకుంటే, ఒక్క తలకాయ చాలు కాకపోతే ఏమిటి— ఇంత పెద్ద మర్రిచెట్టుకి ఇంతింత చిన్న కాయలా— కింద పొర్లుతున్న ఈ గుమ్మడి పాదుకి అంతంత పెద్ద కాయలా— అయ్యో! బ్రహ్మ! బ్రహ్మ!" అని మరోసారి నవ్వుకుని, గులాబి పువ్వుకి ముళ్ళు, సీతాఫలంలో గింజలూ సముద్రంలో ఉప్పూ పెట్టిన బ్రహ్మదేవుడి అజ్ఞానానికి జాలిపడిపోతూ జారిపోయాడు నిద్దర్లోకి. కొంతసేపు హాయిగా నిద్రపోయి లేచాడు; చూశాడు. అతని ఒంటినిండా కెంపులు జల్లినట్టు మర్రిపళ్ళు పడివున్నాయి దులుపుకుంటూ లేస్తూవుంటే, ఒక్కసారి గుండె ఝల్లుమంది. ఇందాక తను బ్రహ్మదేవుడి తెలివిని ఈసడించాడు. ఎంత అపచారం జరిగిపోయింది బ్రహ్మదేవుడిని నిందించాడా తను! ఎంత ముందాలోచన లేనిదే బ్రహ్మ ఇంత పెద్ద మర్రిచెట్టుకి ఇంత చిన్న కాయలు ఏర్పాటు చేశాడు! అవే, తను అనుకున్నట్టుగా గుమ్మడి కాయలంత పెద్ద కాయలయివుంటే ఈ పాటికి తనేం అయి

వుండేవాడు! ఒంటినిండా మర్రిపళ్ళు బడ్డాయి గనుక, బతికాడు! అదే గుమ్మడి కాయలయివుంటే! "బ్రహ్మదేవా! నీ




తెలివి అమోఘం. నీకు వెయ్యి నమస్కారాలు. నీకు గుళ్ళూ గోపురాలూ నిర్మించని, ఈ మనుషులు అజ్ఞానులు!" అంటూ లేచి గ్రామానికి బయల్దేరాడు.

గృహప్రవేశం వైభవంగా జరిగింది. తక్కిన బంధువులతో కలిసి, బ్రాహ్మడు సుష్టుగా భోంచేశాడు; భుక్తాయాసం భరించలేక విశ్రమించాడు లేచిన తర్వాత, దారిలో బ్రహ్మదేవుడిని తను ఎలా తూలనాడిందీ, అతని తెలివిని తను ఎలా మెచ్చుకున్నదీ అందరికీ చెప్పి—"ఆహా నలువా! అంతా నీ చలువ!" అని అందరిచేతా అనిపించాడు పొద్దుగూకేలోగా తన గ్రామం చేరుకోవాలని బయల్దేరుతూ, గుమ్మంలో నిలబడి ఇంటి యజమానితో—"ఇల్లు బావుందయ్యా! అంతా బావుంది. మంచి భోజనం పెట్టావు— వెళ్ళొస్తాను" అని మాట్లాడుతూ వుండగా కొత్త యింటికి దిష్టికోసం పైన కట్టిన పెద్ద అంత గుమ్మడికాయ జారి, బ్రాహ్మడి తలమీద దభీమని పడింది! "అమ్మా" అనుకున్నాడు బ్రాహ్మడు కూలబడి. అంతా వచ్చి అతని నెత్తి తడిమారు. మంచినీళ్ళిచ్చి, కాస్సేపు కూచోమన్నారు. "నా తలకి దెబ్బ తగిలితే తగిలింది. నిక్షేపంలాంటి గుమ్మడికాయ కిందపడి పగిలిపోయిందే!" అన్నాడు మొహమాటానికి. నెమ్మదిగా లేచి, ఇంటికి బయల్దేరాడు అంతంత పెద్దకాయలు సృష్టించిన బ్రహ్మమీద చిరాకుపడ్డాడు. "ఐనా బ్రహ్మని అని ఏం లాభం! కింద పొర్లే కాయని తెచ్చి, పైన కట్టిన మనిషిని తిట్టాలి!" అనుకున్నాడు.

కొంత దూరం వెళ్ళే సరికి, మేఘాలు నల్లగా కదుల్తూ కనిపించాయి దూరంగా ఆకాశం ఉరిమింది. ఇంత ఎండ కాయించిన తర్వాత, వాన కురిపించే బ్రహ్మని పొగడాలో, దూషించాలో అతనికి అర్థం కాలేదు. ఒక్కసారిగా వాన ముంచుకొచ్చింది. బ్రాహ్మడు అటూ ఇటూ చూసి, పరుగున వెళ్ళి చెట్టుకింద నించున్నాడు తానుఅంతకు ముందు విశ్రాంతి తీసుకొన్న మర్రిచెట్టే అది! ఐతే, ఈసారి కూచోలేదు. నిలబడే వున్నాడు. వాన, వానతోపాటు గాలీ ఎక్కువైనాయి. ఈ సృష్టినీ, ప్రకృతినీ, గాలినీ, వాననీ అన్నింటినీ తిట్టుకున్నాడు మరోసారి మనసారా. ఓ పక్క మర్రి పళ్ళు గాలికి టప టపమని అతని తలమీద రాల్తూ వుంటే, మళ్ళీ సృష్టికర్తని పొగిడాడు. అంతలో పెద్ద గాలి వీచడం, ఆ తాకిడికి పెద్ద చెట్టుకొమ్మ ఫెళ ఫెళమని విరిగి బ్రాహ్మడి నెత్తిమీద పడడం— ఒక్కసారే జరిగాయి. "అమ్మా" అనుకొన్నాడు రెండోసారి తల తడుముకొంటూ— ఎందుకిలా దెబ్బలు తగుల్తున్నాయి తనకి: సృష్టికర్తనీ, ప్రకృతినీ దూషించినందుకా... కాదు, ఏది ఎలా జరగాల్సివుందో అలా జరుగుతుంది. తప్పదు. గుమ్మడికాయ నేలమీద పాకినా మర్రిపళ్ళు చిన్న చిన్నవే అయినా "యోగం" వుంటే దెబ్బ తగలక తప్పదు! అందులో బ్రహ్మ అనాలోచితంగా చేసిందీ లేదు.... ఆలోచించి చేసిందీ లేదు.... ఇప్పుడు తెలిసింది తనకీ సత్యం— అనుకున్నాడు బ్రాహ్మడు అంగవస్త్రంతో తల తుడుచుకుంటూ.

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

BRING YOUR OWN WINE

### FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

**$6.00 OFF**
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH.

K.V.Rao.



In this forum, Telugu Jyothi publishes 20 questions and their answers about an interesting suject every month. This month the subject is "RIVERS" A river,, as you know, is a large stream of water that flows from high land to low land. The waters come from rain, snowmelt, lakes and springs seeping from underground. The river water eventually flows into the oceans. A river plays an important part in recirculating the earth's water.

And here are the simple questions :

1. How many types of rivers are there ?
2. Name the top 10 longest rivers in the world.
3. The only river that originates in an ice cave, is.......?
4. Which is the longest river in North America ?
5. Which is the shortest river in the world ?
6. What is a current ?
7. Name the capitals of 3 conutries which are on river Danube.
8. Which is the only capital on the banks of river Tigris ?
9. Which river is the most navigatable for the longest distance in (1) North America, (2) in the world, (3) in China and (4) in India ?
10. Name the world's top 10 largest rivers (in volume of water) ?
11. Which are the world's most used river(s) deep into the country ?
12. What is meant by a bore, in reference to a river ?
13. Which river(s) have the greatest bore ?
14. Is there any submarine river ?
15. Which river is the world's longest tributary (of a main river) and which is the longest subtributary ?
16. Which river has the greatest flow ?
17. How long is the river Thames?
18. Name few world capitals on river banks.
19. Which river has the biggest basin ?
20. Why is a delta called so ?

Answers on page no. 36.....

---

మినీకథ

## ఓ స్త్రీ! రేపు రా!!

ఆ రోజు అమావాస్య. కరెంట్ లేకపోవడంవల్ల అంతా కారుచీకట్లు. సమయం సరిగ్గా పన్నెండు. కావేరి బస్సుదిగి తాతగారింటి వైపు నడిచింది. తలుపు తట్టింది. లోపల గుసగుసలే కాని, తలుపుతెరవడంలేదు. కొంచెం ముందుకొచ్చి చూసేసరికి "ఓ స్త్రీ రేపు రా" అన్న అక్షరాలు వంకర టింకరగా తలుపు మీద రాసి వున్నవి కనిపించాయి. అది చూసి వెనుదిరిగింది కావేరి. 'ఉదయం బస్‌కే వస్తానని చెప్పి రాత్రి బస్‌కు వచ్చాననా ఈ అలక. అవునులే! బస్ మిస్ అయిందని వీళ్ళకేం తెల్సు? ఈ వీధి మొత్తం 'ఓ స్త్రీ రేపు రా' పెట్టారేమిటి? కొంపతీసి తాతగారే అందరిళ్ళకు వ్రాశాడా నాపై కోపంతో!' సన్నగా గొణుక్కుంది కావేరి. కావేరి నల్లగా వుంటుంది. తెల్లచీర కట్టుకుంది కాబోలు, ఆ చీకట్లో ఆ చీర ఒక్కటే కనిపిస్తుంది. ఆమె ముఖం, తలవెంట్రుకలు ఒకే లాగ వుండడంవల్ల అసలు మొహమే కనిపించడం లేదు.

వెంకన్న గారిల్లు మెల్లిగా తెరచుకుంది. కావేరిలో కొంచెం ఆశ మెదిలింది. వెంకన్న అడుగులో అడుగు వేసుకుంటూ భయం భయంగా బయటికొచ్చాడు. "వెంకన్నా" అంటూ కేకేసింది కావేరి సరిగా వినిపించదేమోనని. వెంకన్న కావేరిని పైకి, క్రిందికి చూసి ఒక్క ఉదుటున లోపలి కెళ్ళి తలుపేసుకున్నాడు. తనని చూసి ఎందుకిలా చేశాడు అని మరోసారి ఆశ్చర్యపోయింది కావేరి.



'నా సంగతంతా తెలుసుకొని నన్ను ఆదరించేవాడు ఒక్కడే రంగయ్య మామ. అతనింటికి వెడితే బావుంటుంది!' అనుకొని రంగయ్య మామ ఇంటి తలుపు తట్టింది. అంతే. లోపలి నుండి రంగయ్య "వచ్చాన్రా దేవుడోయ్" అని అరిచాడు. "నేను మామా కావేరిని అంది కావేరి. "కావేరంటండీ! వెళ్ళి తలుపుతియ్యండి" అంది రంగయ్య భార్య సీతమ్మ.

"ఇలాగే తెలిసిన వారి పేర్లు చెబుతుండటే దెయ్యం ముండ" అని సీతమ్మ చెవిలో గొణిగాడు రంగయ్య. 'ఇక లాభంలేదు. ఈ రాత్రి దేవాలయంలో గడుపుతాను!' అని దేవాలయం వైపు దారి తీసింది కావేరి. అప్పుడే బయటికొచ్చిన రత్నాలు కావేరిని చూసి లోపలికి పరుగు తీసింది. తలుపు వేయడం మరిచిపోయి కావేరి దేవాలయంలో నిద్రలోకి జారుకుంది.

* * *

మర్నాడు రచ్చబండ దగ్గర గ్రామపెద్దకు తమ అనుభవాలు చెబుతున్నారు రంగయ్య, రత్నాలు, వెంకన్నలు.

"రాత్రి నా ఇంటికి వచ్చి తలుపు తడుతూ నేను కావేరిని అంది దెయ్యం ముండ" అన్నాడు అక్కసంతా మాటలలో తెలుపుతూ రంగయ్య.

"నీ ఇంటి తలుపు తట్టడమేంటోగాని, నేను మొత్తం రూపాన్నే చూశాను. ఆ దెయ్యానికి తలకాయ లేదు!" అంది రత్నాలు ఆశ్చర్యంగా.

"అసలు నువ్వు చూశావుగాని, ఆ దెయ్యం నన్ను పిలిచింది కూడా!" అన్నాడు ఇంకా భయం తగ్గని వెంకన్న.

తాతగారి దగ్గరకు మెల్లగా వచ్చిన కావేరి "ఏమిటయ్యింది?" అని అడిగింది.

"రాత్రి మన వీధికి దెయ్యం వచ్చిందట" అన్నాడాయన తాపీగా.

తానేనని చెప్పలేక ముసిముసిగా నవ్వుకుంది కావేరి.

—ఎ. రాజశేఖర్ శర్మ

# కష్టం కరిగిన క్షణం

శ్రీమతి టి.పి. శాంతకుమారి
Hyderabad - AP. INDIA

"బాబూ! నీకేదో ఇంటర్వ్యూ కార్డు వచ్చింది చూడు" అంటూ శారదమ్మగారు కేకవేశారు.

లోపల రూంలో పుస్తకం చదువుతున్న రవి, ముందు గదిలోకి వచ్చి కార్డు అందుకుని చూశాడు. "అవునమ్మా! పోయిన వారం పేపర్లో వచ్చింది చూడు, శ్రీరామా ట్రేడర్స్ వారిది, 29న రమ్మని రాశారు. దీంతో శత ఇంటర్వ్యూ ఉత్సవం!" అని ఏడవలేక నవ్వుతూ బయటికెళ్ళాడు.

నిట్టూర్చారు శారదమ్మగారు. రవి ఇప్పటిదాకా 99 ఇంటర్వ్యూలకి హాజరయ్యాడు. ఫలితం శూన్యం. అది రవికి చదువు లేక పోవడం వల్ల మాత్రం కాదు. B.Com firstclass లో పాసయ్యాడు. చిన్నప్పుడే తండ్రి పోయినా, తల్లికి అప్పటికే టీచర్ ట్రైనింగ్ పూర్తి కావడం వల్ల, ఆవిడ టీచరై, రవికి పెద్దగా ఇబ్బంది కలగనీకుండానే పెంచింది. గుండె పోటు తరచుగా రావడంచేత డాక్టర్లు కష్టపడవద్దని చెప్పడంతో, పైగా రవి B.Com కూడా పూర్తవడంతో తల్లీ కొడుకులు ఇద్దరూ రవికి ఉద్యోగం రాగానే తమ కష్టాలు తొలగుతాయనుకున్నారు. అలా ఆర్నెల్లు గడిచాయి. ఉద్యోగం రావడం ఎలావున్నా పోస్టేజి ఖర్చులకి బాగా వదులుతోంది. ఎందుకో ఈ ఇంటర్వ్యూ రాక వాళ్ళకేమీ ఆనందం కల్గించలేదు.

శారదమ్మగారు కుర్చీలో జారగిలబడ్డారు. మెదడులో ఆలోచనలు జ్ఞాపకాల్లా తిరుగుతున్నాయి. శూన్యంగా కనపడుతున్న భవిష్యత్తులో తళుక్కున ఓ ఆలోచన ఆశాకిరణంలా మెరిసింది. తను ఇరవై సంవత్సరాలు టీచరుగా పని చేసింది. ఎందరో తన చేతుల మీదుగా చదివి పెద్దవాళ్ళయ్యారు. అందులో చాలామంది పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారని వింది. తను టీచరుగా వున్నరోజుల్లో ఎంతో గౌరవంగా చూసేవాళ్ళు పిల్లలు. ఈనాడు తను వెళ్ళి చూస్తే యీ ఇంటర్వ్యూ చేసే ఆఫీసర్లలో ఎవరో ఒకరు తన శిష్యుల్లోంచి తగలకపోరు. టీచరని ఆ మాత్రం సహాయం చేయకపోతారా! ఇలా సాగుతున్న ఆలోచనలు శారదమ్మగారికి కొంత ఊరట కల్గించాయి.

మర్నాడు తొందరగా పనులు ముగించుకుని, ఆవిడ "శ్రీరామ ట్రేడర్స్" అడ్రసు తీసుకుని బయలుదేరారు. పెద్ద శ్రమ పడక్కర్లేకుండానే దొరికింది ఆఫీసు. చిన్నదైనా, అధునాతనంగా వుంది. ప్యూనునడిగారు — మేనేజరుగారెవరని! "కుమారి వసంత" అన్న పేరు విన్న శారదమ్మగారికి కొండంత బలం వచ్చింది. ఆ అమ్మాయి తన శిష్యురాలైనా, కాకపోయినా తన బాధలు చెప్పుకుని, ఎలాగైనా రవికి ఉద్యోగం ఇవ్వమనాలి. సాటి స్త్రీయే కాబట్టి, సానుభూతితో సహాయపడవచ్చని అనుకుని అక్కడున్న steno ని అడిగారావిడ. వెంటనే రమ్మన్న సూచనను విని, మేనేజరు రూముకి దారి చూపించింది స్టెనో. తలుపు తీసుకుని గదిలో అడుగుపెడుతున్న శారదమ్మగారు, క్షణం తటపటాయించి తలెత్తి చూశారు. సీరియస్‌గా పని చేసుకుపోతున్న మేనేజరు, ఆవిడ రాకను గమనించలేదు. కాని, శారదమ్మగారికి గొంతు పెగలడం లేదు. తనేదో అధఃపాతాళానికి పోతున్నట్టనిపిస్తోంది. బలవంతంగా, "న... న.. నమస్కారం" అన్నారు.

తీక్షణంగా పని చేస్తున్న ఆమె — వసంత, తలెత్తి చూసింది. కళ్ళు తీక్షణ బాణాలైనాయి. కనీసం కూర్చోమనైనా అనకుండా "ఏం కావాలని" అడిగింది.

"మ.. మరేం.. లే మా. నేను..నేను.. గురు, స్థానా, మీ టీచర్ని" శారదమ్మగారు తనని తాను సంబాళించుకోకదాని కన్నట్టు ఆగారు.

"కొంతమందికి మరిచిపోవాలన్నా మరువలేము." సూటిగా వచ్చాయి మాటలు వసంతనించి.

"వసంతా, నన్ను క్షమించమ్మా. అజ్ఞానంతో నిన్ను బాధపెట్టాను. నాకు జ్ఞానోదయం కలిగించడానికే భగవంతుడు నన్ను నీ ముందు నిలబెట్టాడు. నేను రిటైరయ్యాను. మా అబ్బాయి రవి B.Com పాసయ్యాడు. మీ ఆఫీసు నించి ఇంటర్వ్యూకి పిలుపొచ్చింది. ఎలాగైనా ఆ ఉద్యోగం వాడికి వచ్చేట్టు చూడమ్మా" అంటూ కళ్ళల్లో వున్న బాధని కక్కి ఆశగా చూసింది.

"ఓహో! అయితే మీరు యింకా పక్షపాతం అనే పాఠాన్ని నేర్పడానికే వచ్చారన్నమాట. నాకు మీ పాఠాలు నేర్చుకునే తీరిక లేదు." అని అంటున్న వసంత మొహం ఛీత్కారంగా వుండి, పెదవులు వణుకుతున్నాయి. లోపల ఏళ్ళ తరబడి దాగివున్న లావా పొంగుతున్నట్టు కళ్ళు అరుణవర్ణం దాల్చి, గుండెలు ఎగసి పడుతున్నాయి. తనని తాను సంబాళించుకుంటూ మళ్ళీ పనిలో లీనమైంది. పని అయ్యిందనిపించి, బయటపడింది ఆ ప్రాంటకం. రాత్రి మంచం మీద పడుకుంటే మనస్సు మళ్ళీ పాతదైన సంఘటనను గుర్తు చేస్తూ గతాన్ని తోడుతోంది.

. . . . .

క్లాసు జరుగుతోంది. శారదా టీచరు క్లాసంటే వసంతకి మాత్రం చచ్చేంత కోపం, భయం. అసలే తను నల్లగా వుంటానని, అనాకారి నని, నలుగురిలోకి వెళ్ళడానికి, మాట్లాడడానికి, సంకోచిస్తుంది. రూపం చూసి నలుగురూ నల్లమొద్దన్నా, చదువులో మొద్దు కాదని నిరూపిస్తుంది వసంత. అందుకే మిగతా టీచర్లకు వసంతంటే అభిమానం. కాని, శారదా టీచరుకి అదేం పట్టదు. మాటలతో హింసిస్తారు. తాను తెల్లగా వుంటానని చెప్పుకుంటే చెప్పుకుంటారు. కాని, తోటి పిల్లలకి, తనని వేలెత్తి చూపిస్తారు.

ఓ సారి లాగే గణితరేఖ కళ్ళని కొలం సూత్రం చెప్తూ, ఘటోత్కచుడిని వర్ణిస్తూ, "అచ్చు మన వసంతకి అన్నయ్యనుకోండి! నల్లగా, తుమ్మమొద్దులా" అనే సరికి క్లాసంతా ఘొల్లున నవ్వేరు — తనకేసి చూసి. సాటి మనిషిని అవమాన పరిచి పొందే ఆనందం ఏపాటిదో గాని, వసంత లేత మనస్సులో యీ సంఘటనలు చెరగని ముద్రవేశాయి. మార్కులు తనకే ఎక్కువ వచ్చినా, "నీకెలా వచ్చాయేమ్ మార్కులు యిన్ని? రూపం లేదా, కులం లేదా — కాపీ గాని చేయలేదు కదా" అని అంటూ పెద్ద జోక్ చెప్పినట్టు నవ్వేవారు.

అవన్నీ తలుచుకుని యిప్పుడే జరిగినట్టు వసంత ఒక్కసారి చలించిపోయింది. ఎంత అమానుషం! భగవంతుడి దయ తన మీద వుండబట్టి, తాను

[తరువాయి పేజీలో]

# గళ్ళ నుడి కట్టు

బంగారు సరోజినీదేవి.



## ఆధారాలు:

### నిలువు

1. రైతులకు అనుకూలము వర్షము
2. మంగళప్రదమైనది. పూజలకు ఉపయోగం
4. కొండంత వెలుగు
9. ఎవరికోసమైనా ఆగదు
12. ఒక రాజు పేరు [అక్షరాల మార్పు]
13. వర్ష సూచనలను తెల్పునది
32. నాయకత్వమును వహించునది
36. కాశీరాజ్యమును పాలించిన రాజు
61. వీడు ఫలానా ..... కు చెందినవాడు
68. శ్రీరాముడు, తండ్రిమాట తలదాల్చి ....
70. పెంకి పట్టు పట్టిన వానిని .... పట్టు
72. సంహార కర్త
78. పాండురంగ భక్తుడు [గోడను నడిపించిన..]
80. ఉప్పు
100. వృక్షములు
112. ఈ రోజు సెలవు...
114. బంధము
128. గొప్ప జలపాతం పేరు.
134. మానవుని చివరి వరకు వదలనిది.
148. మౌనముగా నుండువాడు.
156. జన్మ రాహిత్య పదవి.

### అడ్డం

1. మాటలకు, కంటికి, మనస్సునకు అందనిది.
9. క్షీరసాగర మందు పుట్టిన గోమాత.
14. చౌక అనుటకు మరో విధం [అక్షర లోపం]
20. అధో లోకాలలో ఒకటి
25. వృక్షము యొక్క అడుగు భాగం
29. స్వామీ నీకిది తగునా.. అని భక్తుని మొర. [అక్షరముల మార్పు]
36. అండ-పిండ .....
40. పచ్చికాయ
53. కాబూలీని.. ఇలాగూడా అంటారు.
60. భీమునికి మరోపేరు
58. మన్మధుని ఇలాగూడా అంటారు.
72. కొన్ని దేవాలయంలో ఇన్ని వత్తులు వెలిగిస్తారు.
79. స్త్రీ
83. ప్రాతః కాలము
90. ఒళ్ళు
92. భూమికి మరోపేరు
102. నాడు [వెనక నుండి]
105. వినయము
110. భయముచే వేయు కేక
124. భగవంతుని చేరుటకు - తొందరపడినవాడు
133. అక్కడ అనడానికి మరోవిధం [తిరగబడింది]
136. శాశ్వతం కానిది
144. కొంచెం
150. విటులు [అక్షరాల మార్పు]
154. కంఠము
161. జరిగిన సంవత్సరము
166. ఆచూకి.

[సమాధానాలు వచ్చే సంచికలో].

---

12వ పేజీ నుండి "[illegible]" ముగింపు

యీ రోజు చదువుకుని ఈ స్థానంలో వుంది. ఆలోచనలతో తల వేడెక్కి ఎప్పటికో నిద్ర దేవత ఒడిలోకి జారుకుంది వసంత.

. . . . .

తెల్లవారుతూనే ఆలోచనలు మళ్ళీ ముసురుకున్నాయి చిన్ననాటి అవమానం పొందిన అభిమానం ఒకవైపు, చదువు తెచ్చిన సంస్కారం మరోవైపు.

ఏమైనా తనని అన్యాయంగా చూసేది కదా అని శారదగారి అబ్బాయికి పక్షపాతంతో, నిజంగా అర్హుడైనా ఉద్యోగం ఇవ్వకుండా ఉండవద్దు-అనుకుంటూ, "శారదగారి వల్ల నేను పరోక్షంగా ఎప్పుడూ బాధించకూడదని పాఠం నేర్చుకున్నా"ననుకుంది.

. . . . .

ఆ తరువాత, "అమ్మయ్యో! నన్ను రక్షించి యీ అబ్బాయి నిజంగానే బాగా మార్కులు తెచ్చుకున్నాడు" అనుకుంటూ Posting orders ఇవ్వడానికి steno ని పిల్పించింది వసంత.

ఎన్నో సంవత్సరాల
అనుభవంతో

**I A T A**

**With Best Compliments From**

*" For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

## SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# తెల్లవారింది

— దంతుర్తి చిన రామచంద్రరావు

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) చిన్న కథల పోటీలో రు. 150 గెలుపొందిన రచన

అది హాస్పిటలు...

లోపల ఎన్నో ఆపరేషన్లు, డ్రస్సింగులు, హడావుడి. అయినా ఎంతో నిశ్శబ్దం! ఎంతోమంది డాక్టర్లు, నర్సులు, రోగులు-అయినా ఎంతో పరిశుభ్రత!

ఆమె మంచం మీద వుంది. అతడు దగ్గర్లోనే కూర్చున్నాడు. నర్స్‌తో సహా డాక్టర్ వచ్చాడు. చూసి, "గుడ్ ఇంప్రూవ్‌మెంట్" అన్నాడు.

"ఎలా వుంది...?" అడిగాడతడు డాక్టర్ వెళ్లగానే!

ఆమె లేచి కూర్చుని "బాగా నయం- చప్పున ఇంటికి చేరాలని వుంది" అంది.

అదే అతనికి కావలసింది కూడా!

పన్నెండు కాకుండానే ఆమె పాలూ, బ్రెడ్డూ తీసుకుంది. అతడు వెళ్ళిపోయాడు. మళ్ళీ రేపు పొద్దున్న కాని రాడు.

టింకూ, నీనాలని స్కూల్లో దిగబెట్టి ఆయా వచ్చింది. సాయంత్రం వరకూ వుండి వెళ్లింది.

అటెండర్ పిల్లల్ని స్కూలు నుంచి తీసుకొచ్చాడు. వాళ్ళు తల్లి పక్కలో చేరారు. నీనా జుట్టు సవరించి టింకూ షర్ట్ కాలరు సర్దింది. "స్కూల్లో అల్లరి చెయ్యడం లేదుగదా...?" అని ప్రశ్నించింది.

"నెవర్ మమ్మీ" ఇద్దరూ ఒకేసారి అన్నారు.

ఆమె నవ్వింది. ఇద్దర్నీ దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుంది. అటెండర్‌తో పిల్లలు వెళ్ళిపోయారు.

రాత్రి మళ్లీ అటెండరు వచ్చాడు.

తెల్లవారింది.

ఆమె బ్రష్ చేసుకుని, కాఫీ తాగింది. అతడు ఇంకా రాలేదు.

నర్సుతో డాక్టర్ వచ్చి చూశాడు.

"ఈ హాస్పిటల్ గాలి నాకు పడదు డాక్టర్" అంది ఆమె.

ఆయన నవ్వుగా నవ్వి "నథింగ్ టు వర్రీ" అని వెళ్లిపోయాడు.

తొమ్మిది దాటినా ఇంకా అతడు రాలేదు.

ఆమెకు తెలుసు- అతడు ఇంట్లోనూ వుండడు. రాత్రి రూబీ బంగళాలో వుంటాడు. లేదా ఆశా ఫ్లాట్‌లో గడిపి వస్తాడు. పిల్లల మీద ప్రేమ వుంది- కానీ మమకారం లేదు. తనంటే ఇష్టం వుంది- అనురాగం లేదు. అతడు మిలిటరీ కమాండెంట్.

ఏది ఏమైనా అతడే తనకు దేవుడు.

నిజానికి ఆమె నచ్చుకున్నది కాదు. కానీ అందాలరాశి. అతనిలో అందం లేదు. బలం వుంది. పెద్ద ఆఫీసరు.

ఆమె లేత తమలపాకు. అతనిది శిలా కర్కశత్వం. ఆమెలో దురుసుతనం లేదు. అతనిలో దూకుడు జాస్తి...

అతడు వచ్చి "ఎలా వుంది?" అని అడిగాడు.

"ఫరవాలేదు" అందామె.

"డాక్టర్ చూసి వెళ్ళాడా?"

"ఊ..."

"ఏమన్నాడు?"

"అదే మాట అన్నాడు"

అతనికి తృప్తిగా లేదు.

కాస్సేపు కూర్చుని 'బైబై' అంటూ వెళ్ళిపోయాడు.

ఆయా వచ్చింది. సాయంత్రం వెళ్ళింది.

అటెండరూ, పిల్లలూ వచ్చి వెళ్ళారు.

అటెండరు తిరిగి రాత్రి వచ్చాడు.

తెల్లవారింది.

అతడు వార్తల టైముకే వచ్చాడావేళ.

'ఎందుకో?' అనుకుందామె.

డాక్టరు వచ్చి చూశాడు.

"రేపిడ్ ఇంప్రూవ్‌మెంట్" అన్నాడు.

అతనికి సంతోషం కలిగింది.

"ఇక ఇంటికి తీసుకువెళ్లొచ్చా?" అడిగాడు.

"డిశ్చార్జికి సూపరింటెండెంట్ పర్మిషన్ కావాలి" అన్నాడు డాక్టర్.

సూపరింటెండెంట్‌ను కలిసి అడిగాడతను.

"షి ఈజ్ జస్ట్ రికవరింగ్... డిశ్చార్జ్‌కి ఇంకా నాలుగు రోజులు ఆగాలి" అన్నారాయన.

అతడు వెళ్లిపోయాడు.

అతనికి సెలవు అయిపోతోంది.

రెండు రోజులు గడిచాయి.

ఆ వేళ ఉదయమే అతడు వచ్చాడు. ఆమెను చూడనేలేదు. డైరెక్ట్‌గా సూపరింటెండెంట్ రూమ్‌కు వెళ్ళాడు. ఏం చెప్పాడో ఏమో-

"ఆల్ రైట్... ఆమెను డిశ్చార్జ్ చేస్తున్నాను... కానీ చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. షి ఈజ్ టూ వీక్" అన్నాడు.

అతడూ, ఆమె ఇల్లు చేరారు.

పిల్లలు ఎగిరి గంతులు వేశారు. అటెండరు, ఆయా ఎంతో సంతోషించారు.

ఆమె ఇంట్లో అటూ, ఇటూ మసులుతోంది. సాయంత్రం గార్డెన్‌లోకి వెళ్లి పువ్వుల్ని ముద్దుపెట్టుకుంది. అందుకే స్త్రీ కుసుమ కోమలం. పుష్ప సుగంధి.

చీకటి పడుతుంటే ఆమె వేడి వేడి టీ తాగింది.

ఎప్పుడో తీసుకున్న రెస్ట్రిక్టెడ్ మీల్స్. ఆకలి వేస్తోంది.

అయినా రాత్రికి మిల్కూ, బ్రెడ్డే.

"ఎలా వుంది!" అడిగాడతను- గదిలోకి వచ్చి.

"ఫరవాలేదు..."

"ఎప్పుడూ ఆ మాటే అంటావ్..."

"... ... ... ..."

ఆమె దగ్గరగా వచ్చి కూర్చున్నాడు. ఆమె కుడి చేతిని అతని చేతిలోకి తీసుకున్నాడు. ఆప్యాయంగా నిమిరాడు. ఆమె అతని కళ్లల్లోకి చూసింది.

"పెద్దగా రిలీఫ్ ఏం ఫీలవడంలేదా?" అడిగాడు.

ఆమె ఏమీ అనలేదు.

ఆమె గడ్డం పట్టుకుని మొహం తన వైపు తిప్పుకుని "నన్నే అడిగేది" అన్నాడు.

"మీకు తెలియదా?" అందామె.

పిల్లలు నిద్రపోతున్నారు. ఆయా క్రింద గదిలో పడుకుంది. అటెండరు ఎప్పుడో వెళ్లిపోయాడు.

"చలి వేస్తోంది... ఆ శాలువా ఇలా ఇవ్వండి" అందామె.

శాలువా తెచ్చి అతనే కప్పాడు.

"ఇంకా చలేమిటి...?" అన్నాడు.

"టెంపరేచర్ కనీసం 99 వుంటుంది" అందామె.

"ఆ మాత్రం అందరికీ వుంటుంది"

ఆ మాట ఆమెకి నచ్చలేదు.

"నీకు నచ్చదని నాకు తెలుసు" అన్నాడతను.

ఆమె ఏమీ అనలేదు.

"ఆడవాళ్ల నైజమే అంత..." అన్నాడు.

ఆమె పక్కనే పడుకున్నాడు. "ఒళ్ళు వెచ్చగా ఏం లేదే" అన్నాడు.

ఆమెకు ఎందుకనో భయం వేసింది.

అతను పెద్ద హోదాలో వున్న మనిషి. మిలిటరీ అధికారి. ఏదీ లెక్కచెయ్యడు.

ఆమె చెబుతూనే వుంది. "కనీసం ముద్దు అయినా విషమే ఇవ్వదు" అని.

అతడు వినిపించుకోలేదు. తొందరపడ్డాడు.

తెల్లవారింది.

ఆమె లోకం విడిచి వెళ్లిపోయింది.

అతడు మిలిటరీ క్యాంపుకి వెళ్లిపోయాడు.

ఆ మర్నాడే అతన్ని చేరింది ఆశా!

# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

- Audits, Reviews & Compilations
- Financial Planning
- Tax Planning
- Minimizing Personal and Business Taxes
- Tax Return Preparation for Individuals, Partnerships and Corporations
- Computerized Accounting Services
- Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355
(718) 358-4361

---

## CONVIENIENT ONE STOP SHOPPING

**VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.**
**& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.**

### VIRANI JEWELER'S

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

### Jesal Sari

LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

### EDISON APPLIANCES

House of 110/220 Volt Appliances

Digital Tape
Conversion Lab.
PAL-NTSC-SECAM
& Vice Versa
Special:$18.99
per Tape.

494-8040

**DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287** Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about 1/4 mile on right side, SUGAR TREE PLAZA

## 1692 Oak Tree Road Edison, NJ

# పసుపు - పారాణి

రచన: శ్రీమతి K. సరోజ
Toronto - Canada.

అది స్ప్రింగ్ సీజన్..

చెట్లు చిగురించలేదింకా.. పచ్చిక కూడా పచ్చదనాన్ని పులుముకోలేదు. వింటర్ వెళ్ళిపోయిందని సంబరపడడం కాదు సుమా! అని హెచ్చరిస్తున్నట్లు సన్న జల్లుల్లా, వెట్ స్నో పడుతోంది మధ్యమధ్య. అప్పుడే, నన్నొదిలేయరా అని గర్వపడుతున్నట్లు కొంచెం ఫాగ్, మరికొంచెం చలి, కలగాపులగమై కళ్ళకు మసగ్గా కన్పిస్తోంది. మంచంమీద పడుకొన్న మధు మూర్తి అసహనంగా అటూ-ఇటూ కదిలాడు. గీతాంజలి వారి వేంకటేశ్వర పదముల కేసెట్టు రన్ అవుతూనే వుంది. శ్రీ వేటూరి వారి కవనం, శ్రీ ఎస్.పి, శ్రీమతి సుశీలల సహజ కంఠ మాధుర్యం, మధుమూర్తికి ఏదో తృప్తిని కల్గిస్తున్నాయి. ఆ పదములు తన పరలోక మోక్షానికి, ప్రయాణ సాధనాలుగా అనిపించాయి. కానీ ఎంత ఓర్పుగా, ధైర్యంగా వున్నా... శారీరక బాధ భరించలేకపోతున్నాడు. హైడోస్, కీమో థెరపి ఇచ్చారు. రేడియేషన్, థెరపి కూడా ముగిసింది. ఇక వాళ్ళు చేయగలిగింది ఏదీ లేదని, ఎర్లీ స్టేజ్‌లో అయితే ఆఖరి ఛాన్స్ వుండేదని... తన జీవితకాలం ఇంక సరిగ్గా, ఇరవై రెండు రోజులు మాత్రమేనని, కావాలంటే, ఇంటికి వెళ్ళి, భార్యా బిడ్డలతో కాలం గడుపవచ్చుని, చెప్పారు. అందుకే, నిన్న రాత్రి ఇంటికి వచ్చేశాడు తను.

"కొంచెం కాఫీ తీసుకొంటారా" అడిగింది మధు భార్య
"కొద్దిగా" అన్నాడు
స్పూన్ తో కొద్ది కొద్దిగా, కాఫీ అతని నోట్లో పోసింది రాధా దేవి.
"ఇంక చాలు" నెమ్మదిగా చెప్పాడు.
"పిల్లలేరి" అడిగాడు మధు
"స్వాతి తెలుగు క్లాస్‌కి వెళ్ళింది, అనూష్ లైబ్రరీకి వెళ్ళాడు" చెప్పిందామె.
చిన్నగా నిట్టూర్చాడు మధు
"మీరు అధైర్యపడకండి" చెప్పిందామె
"ఒకటే అధైర్యం, అదే ధైర్యం కూడా, ఇంతకంటే నేనుఏమి చెయ్యగలను గనక! నిండలేనిదే బండి పోదని నాకు తెలుసుగానీ, ఇంత అర్థాంతరంగా మిమ్మల్ని అనాథలుగా చేసి, వెళ్ళిపోతాననుకోలేదు. ఇంటి మార్ట్‌గేజ్ ఎట్లా తీరుస్తావో! ఇన్సూరెన్స్ డబ్బులతో, అది తీర్చగలిగినా, ఆ తరువాత నువ్వు ఉద్యోగం చేయడం తప్పనిసరి. ఇప్పుడైతే టెంపరరీగా చేస్తున్నావు. ఇక నువ్వు పెర్మనెంట్ జాబ్ వెతుక్కోవాలి.

అతని గొంతు ఓరపోయింది. కళ్ళు నీళ్ళతో నిండాయి.
"బాధ పడకండి... మీకు తప్పక నయమవుతుంది. పిల్లల్ని, ఇంతకు ముందులాగే, స్కూల్‌కి తీసుకొని వెళ్తారు. నేను ఉద్యోగం చేయడంలో నాకేం కష్టం కన్పించడ లేదు. మీకు కాస్త తగ్గగానే నేను జాబ్ వెతుక్కొంటాను. మీరు ఇంట్లో ఉండి, విశ్రాంతి తీసుకొంటూ, మీకు నచ్చిన పుస్తకాలు చదువుతూ, పాటలు వింటూ ఉండవచ్చు" తన దిగులును కూడ దాచుకొంటూ, తెచ్చిపెట్టుకొన్న చిరునవ్వుతో చెప్పింది రాధ. ఆ నవ్వు ఎంతో వెలవెలగా ఉంది.
"విశ్రాంతి... శాశ్వత విశ్రాంతి", జీవంలేని నవ్వు నవ్వాడు మధు.
"ఎక్కువ మాట్లాడకండి, దగ్గొస్తుంది" అంది రాధ
"ఆ స్థితి కూడా దాటిపోయింది రాధా, నన్ను కొంచెం మాట్లాడనివ్వు!" అన్నాడు మధు.
కుర్చీ మధు మంచానికి ఎదురుగా, బాగా దగ్గరగా జరుపుకొని అతని చేతిని తన చేతిలోకి తీసుకొంది రాధా దేవి.
"రాధా! నేను తండ్రి ప్రేమకు నోచుకోలేదు. ఆయున్నా మా దృష్టిలో లేనట్లే లెక్క.

ఎప్పుడూ భోగం అన్నపూర్ణ ఇంట్లోనే ఆయన మకాం. అందుకే, తండ్రితో బాటు, ఆర్థిక లోపం కూడా మమ్మల్ని వెంటాడింది. మా మేనమామ సహాయం తోనే, బి.ఎస్.సి. పూర్తి చేశాను. చిన్న ఉద్యోగం చేస్తూ, తమ్ముణ్ణి చదివించాను. అందుకే కట్నం తీసుకోకూడదన్న, నా ఆదర్శానికి, తిలోదకాలిచ్చి ఎవరు ఎక్కువ, కట్నం ఇస్తే వాళ్ళని చేసుకోవాలనుకొన్నాను. ఆ సమయంలోనే, ధనంతో కలలన్ని కొన్నారు మీ నాన్నగారు. అదే కలలన్ని అమ్ముకొన్నాను నేను. దాని వల్లే నేను ఎమ్.ఏ పూర్తి చేయడం... రిసెర్చికి ఇక్కడికి రావడం జరిగింది. ఇవన్నీ నీకు తెలియనివని కాదు కానీ నోరువిప్పి చెప్పాలనిపిస్తోంది. మనం ఇక్కడకు రావడం వల్లనే తమ్ముడు ఇంజనీర్ అయ్యాడు. అమ్మ నిశ్చింతగా కాలం గడుపుతోంది. చితికిపోయిన మావయ్య కుటుంబానికి సహాయపడగల్గుతున్నాం. కానీ నేను చేసిన పొరపాటల్లా ఫోర్ హండ్రెడ్, థౌసండ్ పెట్టి, ఇంత పెద్ద ఇల్లు కొనడం. పెద్దవాళ్ళవుతున్న పిల్లలకు తండ్రిగా ఎంతో చేయగలననుకొన్నాను. నేను పొందలేనివన్నీ వాళ్ళకి లభించాలని కోరుకొన్నాను. అంతేగాని నిండా నలభై యేండ్లు లేని, నేను అర్థాంతరంగా కేన్సర్ వచ్చి వెళ్ళిపోతానని అనుకోలేదు.
ముప్పై మూడేళ్ళకే, నీ పసుపు కుంకుమలు

హారం చేస్తున్న నన్ను క్షమించు రాధా, క్షమించు."

"అయితే, భర్తగా నిన్నొక కోరిక కోరుతున్నాను తీరుస్తావ్ కదూ!" ఆమె చేతిని మరింత గట్టిగా పట్టుకున్నాడు.

కన్నీటిని ఆపుకుంటూ మౌనంగా తలూపింది రాధ.

"నేను పోయాక ఎలాంటి పరిస్థితిలోనూ - తిరిగి ఇండియా వెళ్ళినా కూడా - సమాజం కోసం - ఈ కుళ్ళు సమాజం కోసం, భయపడి నీ నుదుటి కుంకుమను చెరుపుకోవద్దు. అంతేకాదు, నీకు నచ్చిన వ్యక్తి తటస్థపడితే.. తప్పక పెళ్ళి చేసుకో. ఒక విషయం మటుకు గుర్తుంచుకో. పన్నెండేళ్ళ అనూష్కి, పదేళ్ళ స్వాతికి, తండ్రి ప్రేమ - వాత్సల్యం క్షుణ్ణంగా తెలుసు గనక, వాళ్ళిద్దర్ని తన స్వంత బిడ్డల్లా ప్రేమించగలిగే, మనసున్న మనిషి కావాలి. అప్పుడే, నా ఆత్మ శాంతిస్తుంది ......" అంతసేపు మాట్లాడడం వలన, అతని గుండె దడ ఎక్కువయింది.

ట్యాబ్లెట్ వేసి, మంచి నీళ్ళు పోసింది రాధ.

పదిహేను రోజులు గడిచాయి. రాధా పిల్లలు, సాధ్యమయినంత ఎక్కువ సమయం మధు దగ్గరే గడుపుతున్నారు. ఎందరెందరో వస్తున్నారు.. చూస్తున్నారు... పోతున్నారు.. సానుభూతి తెల్పుతున్నారు.. సహాయం కావాలా అని పదిసార్లు అడుగుతున్నారు. మధుమూర్తికి, ఆ మధ్యకాలంలో, ఒక పార్టీలో పరిచయమయిన సుబ్బారావ్, ప్రతిరోజూ మధుని చూడడానికి వస్తున్నాడు. ఇంట్లో ఒక మనిషి కంటే ఎక్కువగా మెలుగుతున్నాడు. మధుని, తాను చూసుకుంటానని చెప్పి, రాధకు కొంత విశ్రాంతి నిస్తున్నాడు. పిల్లలు కూడా, 'అంకుల్, అంకుల్' అంటూ అతనికి చేరువయ్యారు.

☆ ☆ ☆

మధుమూర్తి ఇంటికి వచ్చి సరిగ్గా, ఇరవై ఒకటిన్నర రోజులయింది. అతనికి, చూపు మందగించింది క్రమంగా, చెవులు కూడా సరిగా వినిపించడం లేదు.. మనుష్యులని ఎంతో ప్రయత్నం మీద గుర్తిస్తున్నాడు.

"రాధా", అందరు ఇటు రండి.. చేత్తో సైగ చేశాడు మధు. ఎంత కష్టపడిన అతని గొంతు లోంచి మాట బయటకి రావటంలేదు. స్వాతి, అనూష్ల తల ప్రేమగా నిమిరాడు. అతి ప్రయత్నం మీద, రాధ చేతిని తన కుడి చేతి లోకి, సుబ్బారావ్ చేతిని తన ఎడమ చేతి లోకి తీసుకొని,.. ఆ రెండు చేతులు కలిపి...

"...పెళ్ళి.. పెళ్ళి.." అన్నాడు అస్పష్టంగా.

అంతే; ఆ చేతులు బిగుసుకుపోయాయి. మధుమూర్తి ప్రాణం, పంచభూతాలలో ఐక్యం అయిపోయింది.

ఎంత ప్రిపేర్డ్ గా వున్నా, దుఃఖం ఆపుకోలేకపోయిన రాధ పిల్లల్ని దగ్గరకు తీసుకొని బావురుమంది.

"తిరుపతియాత్రకు రమ్మని పిలిచితే తీరికలేదని అనకండి"... వెంకటేశ్వర పదాలు శ్రావ్యంగా వినపడుతునే ఉన్నాయి. సుబ్బారావ్, టేప్ రికార్డరు స్టాప్ చేసి... రాధను ఓదార్పు నిమిత్తం, దగ్గరకు తీసుకున్నాడు... అలా వాళ్ళిద్దరు అయిదు నిమిషాలపాటు నిల్చుండి పోయారు.

తరువాత సుబ్బారావే ముందుకు వచ్చి జరుగవలసిన కార్యక్రమం అంతా జరిపించాడు. టొరంటోలో ఉన్న పురోహితుణ్ణి పిలిచి, తానే శ్రద్ధగా కర్మ చేశాడు. ఎంతో శ్రద్ధ వహించి కర్మ చేసినందుకు థాంక్స్ అన్న రాధతో, "శ్రాద్ధకర్మ" అంటే శ్రద్ధతో చేసే టువంటిది అన్నాడు సుబ్బారావు.

సుబ్బారావు నెల్లూరు ప్రాంతానికి చెందిన వాడు. మధు రాధలు కూడా, ఆ ప్రాంతానికి సంబంధించిన వారే కావటం వల్ల వారి మధ్య మరింత సదవగాహన ఏర్పాటు చేసుకొంది. సుబ్బారావు భార్య, ఆ మధ్య విమాన ప్రమాదంలో మరణించింది. అసలే ధనవంతుడైన సుబ్బారావు, భార్యమరణంతో మరింత సంపన్నుడైనాడు. తిరిగి పెళ్ళి చేసుకోవాలనే కాంక్ష మెండుగానే ఉండటం వలన, అతనిలో వైరాగ్యపు లక్షణాలకి తావు లేకపోయింది. ఇప్పుడొచ్చిన, ఈ బంగారం లాంటి అవకాశాన్ని కాలదన్నుకునే ఉద్దేశ్యం లేదతనికి. అందుకే గతంలో కంటే ఎక్కువ యాక్టివ్ గా ఉండడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవలే మంచి విగ్ కూడా కొనుక్కున్నారు. ఉన్న వయస్సు కంటే కనీసం పది పదేళ్ళు తక్కువ కనబడాలని ఎక్కువ తాపత్రయ పడుతున్నారు. మధుమూర్తి మరణం అతనికి దుఃఖం కలిగించినా, అతని ఆశల కోరిక సుబ్బారావు మనస్సుని ఉరకలు వేయించింది. మూడు పదుల రాధ తన స్వంతం కాబోతోందనే సత్యం అతను నమ్మలేకపోతున్నాడు. "కలనిజమాయెనుగా, కోరిక తీరెగా" అంటూ తనలో తనే పాడుకోసాగాడు. మధుమూర్తి లేడన్న లోటు తప్ప, మరే లోటు లేకుండా గడిచిపోతోంది రాధకి పిల్లలకి. సుబ్బారావు పూర్తిగా రాధ ఇంట్లోనే ఉండిపోతున్నాడు, ఆఫీసు అవర్స్లో తప్ప. రాధ దుఃఖంలోంచి కోలుకుంటోంది ఆమె. పిల్లలు, సుబ్బారావు కలిసి తరచు బయటకు వెళుతున్నారు. ఒకోసారి, రాధ, సుబ్బారావ్ మాత్రమే వెళుతున్నారు. రాధ ఉద్యోగం చేయవలసిన, అవసరం లేకుండా ద్రవ్యసహాయం అందిస్తున్నాడు సుబ్బారావ్.

అలా దాదాపు ఏడెనిమిది నెలలు గడిచింది. ఓ మంచి సమయం చూసి పెళ్ళి ప్రసక్తి తేసుకొచ్చాడు సుబ్బారావు. రాధ కూడా అందుకు సుముఖంగానే వున్నట్లనిపించింది.

"అయితే పెళ్ళి ఏ హిందూ దేవాలయంలో ఏర్పాటు చేసుకొందాం" చెప్పాడు సుబ్బారావు.

ఆలోచనలో పడింది రాధ.

"ఏం రాధా" మౌనంగా ఉన్న ఆమెను ప్రశ్నించాడు
"దేవాలయం అంటే, దేవుడి ఆలయం కదా!
నాకు మధుమూర్తి దేవుడే కనుక, అతని ఫోటో ముందు నిలబడి ప్రమాణాలు చేద్దాం" చెప్పింది.

ఆరోజు రాత్రి అనుకోని సంఘటన జరిగింది. అలా జరుగుతుందని తెలిసుంటే, రాధ పెళ్ళికి అంగీకరించి ఉండేది కాదు

★ ★ ★

బెడ్ రూంలోకి అడుగుపెట్టింది రాధ.

ఇంకా వాడిపోని తమ పెళ్ళి మధుమూర్తి ఫోటోకి బొట్టు పెట్టి, దండవేసింది. అగరువత్తులు సిద్ధంగా పెట్టింది. సుబ్బారావ్ ఇంకా బాత్రూంలో, తలంటు పోసుకొంటున్నట్లు నీళ్ళ శబ్దం వస్తోంది. తన నుదుట దిద్దుకొన్న కల్యాణ తిలకం మరొకసారి, తనివితీరా చూసుకొనే నిమిత్తం డ్రెస్సింగ్ టేబిల్ దగ్గరకి నడిచింది. అంతే! ఆమె కళ్ళు భైర్లు కమ్మినట్లయినాయి.

ఎదురుగా [illegible] ఉన్న పెద్ద విగ్. రెండు వరస డెంచర్స్ (అందమయిన కట్టుడు పళ్ళు). షాక్ నుంచి తేరుకొని... చకచకా క్లాసెట్ వైపు నడిచి, అతని కోటు లోంచి డ్రైవర్స్ లైసెన్సు బయటకు తీసింది.

ఈసారి మూర్ఛపోయినంత పనైంది.

సుబ్బారావ్ వయస్సు, అరవై సంవత్సరాల ఆరు నెలలు.
తలంటు పోసుకొని, యథాప్రకారం వేషం వేసుకొని వచ్చిన సుబ్బారావు, రాధ కన్నీరు తుడవడానికి ప్రయత్నించాడు. ఆమె కన్నీరు పెట్టుకొంటుంటే మధుమూర్తి ఆత్మ క్షోభిస్తుందన్నాడు. ఆమె అప్పటికే, అలంకరణ అంతా తీసేసి, ట్రాక్ సూట్ వేసుకొంది.
"పట్టు చీర మార్చుకొన్నావేం", ప్రశ్నించాడు సుబ్బారావు
"ఏమైందా, ఇంకా నంగనాచిలా ప్రశ్నిస్తున్నావా"
"ఏమిటో నాకు అర్థం కావడంలేదు."
"ఎందుకు అర్థమవుతుంది! ఆ విగ్గు.. పళ్ళు - అన్నీపై వెళ్ళు వయస్సు, అటు ఇటూగా మా నాన్న వయస్సు
అర్థమయింది, సుబ్బారావుకు తను చేసిన గ్రహపాటు.. యవ్వనం బాత్రూంలోకి వెళ్ళాక, విగ్గు-డెంచర్స్ తీసేశాడు. ఈ వేళ పెళ్ళి సంబరంలో... రాత్రికి ఆమెతో గడపాలని.. కోరికలతో ఈ ఏర్పాటు చేశాడు.
"అయితే ఏమంటావిప్పుడు"
"ఏమంటాను, మర్యాదగా దయచేయమంటున్నాను
వయస్సు దాచుకొంటావా! నా బుర్ర కనీసం ఇప్పటికి చురుగ్గా పనిచేసింది. ఆ డ్రైవర్స్ లైసెన్సు నన్ను కాపాడింది"
"చూడు రాధా, నన్ను చూసిన వాళ్ళెవరూ, గుర్తించి, నలభై అందాం మించి అనుకోరు. వయస్సెంత అనేది ముఖ్యం కాదు. ఎలా కనబడుతున్నామనేది ముఖ్యం. అయినా మధువిప్పుడు లేడుగా"
"మై గుడ్ నెస్, ఎక్కడ నలభై, ఎక్కడ అరవై! చూసేందుకు చిన్నగా కనిపించినా, ఎన్ని విగ్గులు పెట్టుకొన్నా, వయస్సు వయసే, ఈ ఇల్లు అమ్మి పారేసి, [illegible]. నీతో ఈ వ్యవహారం శృతి మించనందుకు నాకెంతో ఆనందంగా ఉంది. అడక్కపోతే మటుకు చెప్పడానికి, నీ వయస్సు...

మిస్టర్ సుబ్బారావ్! కల్యాణపు బొట్టు - బుగ్గన చుక్క, నుదుటి భాషికం, పూలదండ చూడగానే కనిపిస్తాయి. కానీ, పాదాలకు పసుపు పారాణి రాచిన వారికి - పారాణి పెట్టిన వారికి - పెళ్ళికొడుకుకు వేరే పెళ్ళి కాకుంటే, వేరే ప్రత్యేకంగా చూసిన వారికి - ప్రత్యేకంగా తీసిన ఫోటోలలో మాత్రమే కనిపిస్తుంది. కనుక కనిపించే అలంకరణలాంటివే చిన్నవాడి పైన నీకంటే, కనపడని పసుపు పారాణిలాంటి నా వయస్సుకు తగిన భర్తను నేనే ఎన్నుకొంటాను.

నిన్ను చేసుకొని మరొకసారి వితంతువును కాలేను" అక్కడనుండి వెళ్ళిపోయింది రాధ.
"హుఁ ఇంత పొగరా నీకు! కోపపాటుకి ఇంటిదగ్గ వెళ్ళు, పాతికేళ్ళ పిల్లను చేసుకోకపోతే నా పేరు సుబ్బారావు గాదు" లేని మీసాన్ని మెలేసి, కోటు వేసుకొని బయటకు నడిచాడు సుబ్బారావు.

•●•

## మేఘం

జన సంద్రంలోని
సమస్యల ఆవిర్లను పోగుచేసుకుని,
నల్లబడి, చల్లబడి, విశ్లేషించుకుని
జన జీవితంలో పత్ర హరితం
మొలిపించడానికి,
జనంలో ఆలోచనల పంట
పండించడానికి
ఎంతో తపనతో, వేదనతో
బాధ్యతతో
పరిష్కారాల వర్షం కురిపిస్తున్న వాడు!
రచయిత—
భూమి మీద నీటి చుక్కవలె
ప్రతి మెదడులోనూ
యింకిపోతున్నవాడు!!

## చీకటి

నే ముందు వెళ్తున్నానా
ఆ మాత్రం గౌరవం ఉండొద్దా దానికి
షోకిల్లాది అదెంత వెల్తురైతే మాత్రం

స్వప్నం ఎక్కడ స్పర్శిస్తుందనే
మినిమం జ్ఞానవూ లేద్దానికి
బతికి చెడినదాన్ని గామోసు దారిచ్చాను

ఎవరు మాత్రం ఏం వెదుక్కుంటారు
పెంజీమూతంలో భూతాన్ని గాక
అధోలోక రహస్య లాలసాంకురాల్ని తప్ప
అసలలా రావచ్చా చెప్పా పెట్టక
స్వప్నాల్ని నాట్లూనే సన్నని సమయంలోకి
ఉద్విగ్న నగ్నదేహిని బట్టలూడదీసినటులు

—'మో'

## ముగ్గురుమూర్ఖులు

ఆల్ఫ్రెడ్స్‌కాన్వె



Authentic
South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic
North Indian Cuisine

72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

UDUPI

EXPRESS



**"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."**

**—Subhashita**

## MADRAS WOODLANDS

## Management Welcomes

# ALL OF YOU.

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES
OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED

FOR RESERVATIONS CALL: (212) 759-2440/1

208 E 49th Street (Between 1st & 2nd Ave.)
New York, NY. (Near U.N.)




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**
(भारत सरकार का उपक्रम)
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# ఇందుప్రియ - సీరియల్

పాటిబండ్ల విజయలక్ష్మి

అంతే ఆ తర్వాత నాలుగైదు సార్లు ఫోన్‌లో మాట్లాడింది ప్రియాదేవితో కానీ వాళ్ళింటికి వెళ్ళలేదు. వెళ్ళకూడదని తను ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకో అంటీ పేరెత్తితే నోటికొచ్చి నట్లు మాట్లాడేవాడు నారాయణరావు అంకుల్. ఆయనకిష్టం లేదని తెలిసి ఆమెతో పరిచయాన్ని పెంచుకోవడమెందుకు లెమ్మని తను ఆమె ఆహ్వానించినా ఏదో సాకుతో ఇన్నాళ్ళూ తప్పించుకుంది. అప్పుడప్పుడూ వసుధ మాత్రం వెళ్ళి వస్తున్నట్లు దాని మాటలవల్ల తెలిసింది గౌతమ్ తన లాభం కోసం ప్రియాదేవితో పరిచయాన్ని ప్రోత్సహించినా వసుధ మాత్రం ప్రియాదేవి మమతామూర్తిని చూసి ఆమె ద్వారా ఆమె స్వీయచరిత్ర విని ఆమెతో స్నేహాన్ని పెంచుకుంది. అప్పుడప్పుడూ వసుధ అంటుండేది ఎంతో బాధగా.

"ఇందూ! ఆంటీ దగ్గర లక్షల రూపాయల ఆస్తివుంది. మంచి మనసుంది కానీ పాపం! నా అనే వాళ్ళెవరూ లేని ఒంటరి బ్రతుకు ఎంత వుండి ఏం ప్రయోజనం? ఒక్కోసారి ఆంటీ జీవితం తలుచుకుంటే జాలేస్తుంది"

"పోనీ నిన్ను పెంచుకోమనక పోయావా? ఆంటీకి తన వాళ్ళు లేరనే బాధ తీరుతుంది. మీ ఆయనకు పిక్చర్ తీయడానికి కావలసినంత డబ్బూ దొరుకుతుంది" అని నవ్వుతున్న ఇందువైపు కోపంగా చూస్తూ

"ఇదూ! ఆంటీ జీవితంలో ఎన్ని కష్టాలు అనుభవించిందో తెలిస్తే నువ్విలా నవ్వుతూ మాట్లాడలేవు. అప్పుడప్పుడైనా సీరియస్‌గా ఆలోచించడం నేర్చుకో, అన్నింటికీ తొందరపాటు పనికిరాదు" అంటూ కోపంగా వెళ్ళిపోయింది.

o o o

ఆ తర్వాతే షూటింగ్‌కు కాశ్మీర్ రావడంతో మళ్ళీ ఆంటీని గురించి ఆలోచించే అవకాశం కలగలేదు. కానీ ఈరోజు అదే ఆంటీ దయవల్ల తను మళ్ళీ ప్రాణాలతో బయటపడ గలిగింది. వసుధ చెప్పిన ఆంటీ జీవితం గురించి తెలుసుకోవాలి. ఎప్పుడూ నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ కాలంగడిపే మనిషిలా, ఆ రోజు పార్టీలో తనకనిపించింది. కానీ బిజినెస్ విషయంలో చాలా స్ట్రిక్టు అవీ ఎంతటి వాళ్ళనైనా నాగడగడ లాడి స్తుందనీ ఆ తర్వాత గౌతమ్ చెబితే తెలిసింది....

గౌతమ్.... తను కలనైనా ఊహించలేదు అతను తనతో అలా ప్రవర్తిస్తాడని. ఎంత దారుణంగా, అమానుషంగా తననే నమ్మి యింత దూరం వచ్చిన తనమీద అత్యాచారానికి తలపడ్డాడు? మళ్ళీ ముఖం ఎలా చూపిస్తాడు వసుధకు. నారాయణరావు అంకుల్ కూడా తనను చూడటానికి రాలేదు. తను వచ్చి ప్రియాదేవి దగ్గర వుండటం అతనికి కష్టంగా వుందేమో! ప్రొడక్షన్ వాళ్ళంతా తనను గురించి ఏమనుకుంటున్నారో! కెమేరామెన్ సుమన్‌తో సహా అంతా వచ్చి పరామర్శింంచారు.

ప్రియాదేవి ఆంటీ. సరదాగా మంచులో తడవాలని వచ్చి మీ హీరోయిన్ విపరీతంగా కురుస్తున్న మంచువల్ల చలికి తట్టుకోలేక, స్పృహ కోల్పోయిందని చెప్పారు. నిజం వాళ్ళెవరికీ తెలీదు. తెలిసినందువల్ల తనకు, అవమానమే తప్ప ప్రయోజనం లేదు. అందుకే ఆంటీ చెప్పిన మాటలు విని తనను మందలించిన హీరో రాజు, ప్రొడ్యూసర్ గోపాల్ మౌనంగా తల దించుకున్న తనను చూసి మరేం మాటాడలేక భవిష్యత్తులో యింకెప్పుడూ యిలాంటి ఎక్స్‌పరిమెంట్లు చేయకండి" అంటూ లేచి వెళ్ళిపోయారు.

గౌతమ్ అసలు రానేలేదు

ఎలా వస్తాడు! ఏ ముఖం పెట్టుకొని వస్తాడు?

ఆలోచనలతో తల బరువెక్కింది ఇందుకు భారంగా కళ్ళు మూసుకుంది....

* * *

ఆరోజు పద్మా ప్రొడక్షన్స్‌వారి పిక్చర్ షూటింగ్ వుందని తయారవుతోంది. అప్పటికి కాశ్మీర్‌నుంచి వచ్చి వారంరోజులవుతోంది. ఈవారం రోజులూ ఆంటీ సలహాపై రెస్టు తీసుకుంది. ఎలాగూ ఆ కాల్‌షీట్స్ కాన్సిల్ చేసుకొని వచ్చింది కనుక మిగతావాళ్ళెవరూ ఆమెను డిస్టర్బ్ చేయకుండా చూశారు మురళి అక్కడ నారాయణరావుకూ మురళికీ క్లాష్ వచ్చింది. ఇండోర్‌లో పాచ్‌వర్క్ మిగిలివున్న చిత్రాలకు పనిచేస్తే ఏమౌతుంది? బాగానే వుంది కదా!" అని నారాయణరావు అంటే "అంటే ఇంక పూర్తిగా ఆరోగ్యం దెబ్బతినాలనా మీ ఉద్దేశ్యం? ఏం హడావుడి లేదు. ఈ నాలుగు రోజులూ రెస్టు తీసుకున్నంత మాత్రాన కొంపలంటుకుపోవు" అంటున్న మురళిని సమర్థించింది వసుధకూడా.

ఇంక నోరు మూసుకొని అవతలికి వెళ్ళక తప్పలేదు నారాయణరావుకు. గౌతమ్ ఎటూ మాట్లాడ లేదు. రెండుసార్లు ఫోన్‌లో మాత్రం తన తొందరపాటుకు క్షమించమనీ, వసుధతో ఆ విషయాలేవీ ప్రస్తావించ వద్దనీ వేడుకున్నాడు. వసుధతో చెప్పినందువల్ల ప్రయోజనం లేకపోగా అనవసరంగా సుఖంగా సాగే వాళ్ళ సంసారంలో కలతలు రేపినట్లవుతుందని, కాశ్మీర్‌లో జరిగిన సంఘటన దాచిపెట్టి ఆంటీ అందరికీ చెప్పిన కారణమే చెప్పి వసుధచేత సన్నగా చివాట్లు తింది.

ఆరోజు షూటింగ్‌లో మళ్ళీ గౌతమ్‌ను కలవాలంటే కంపరంగానే వుంది ఇందుకు. కాని తప్పదు. అతనే ఆ చిత్రానికి దర్శకుడు. తప్పించుకునే మార్గంలేదు.

వసుధతో కలిసి గౌతమ్ తన ఇంటికి వచ్చినా అతని ముఖం చూసి మాట్లాడలేక పోయింది. అతను వసుధ ముందు పొడిగా పొడిగా కుశల ప్రశ్నలువేసి ఆఫీసులో పనివుందంటూ వెళ్ళిపోయాడు వెంటనే.

కారు దిగి సెట్‌లో అడుగు పెట్టగానే శ్రీహర్ష నవ్వుతూ ఎదురొచ్చాడు.

"కాశ్మీర్ మంచులో తడిసి వచ్చిన మల్లెపూవుకు స్వాగతం! ఎలా వుంది ఇప్పుడు ఆరోగ్యం? ఫీలింగ్ క్వయిట్ ఆల్‌రైట్?"

"ఎస్. పర్‌ఫెక్ట్లీ ఆల్‌రైట్ మీరెలా వున్నారు?" అంది ఇందు స్నేహపూర్వకంగా నవ్వుతూ....

"నాకేం బ్రహ్మాండంగా వున్నాను, నిన్ను చూడటానికి ఇంటికి వద్దామనుకున్నాను. కానీ ఏమాత్రం టైము కాలేదు. ఒక పిక్చర్ ఫినిషింగ్ వర్క్‌లో బిజీగా వుండటంవల్ల, రోజూ ఇంటికి చేరేసరికి 11,12 అవుతోంది. ఆ సమయంలో ఫోన్ చేసి డిస్టర్బ్ చేయడమెందుకని ఊరుకున్నాను.

"ఫర్వాలేదు, మీ బదులు గీతాగారు 2, 3 సార్లు వచ్చి వెళ్ళారు? "ఎంతయినా మీ ఆడవాళ్ళను అర్థం చేసుకోవడం మహాకష్టం, విచిత్రంగా ప్రవర్తిస్తుంటారు. గీత నాతో మాట వరుసకు కూడా నిన్ను చూసొచ్చినట్లు చెప్పలేదు చూశావా?"

"మీరు కనిపిస్తేగా చెప్పడానికి. మీరు షూటింగ్‌కు వెళ్ళే సమయానికి తను మంచి నిద్రలో వుంటుంది. షూటింగ్ పార్టీవగైరా ముగించుకొని ఇల్లు చేరేసరికి తనూ పిల్లలూ నిద్రపోతారు. ఇంకెప్పుడు చెబుతుంది?

"ఎంతయినా ఈ ఆడవాళ్ళంతా ఒక్కటే వండీ. వాళ్ళను వాళ్ళు బహు చక్కగా సమర్థించుకుంటారు" అంటున్న గౌతమ్ మాటలకు శ్రీహర్షతో పాటు అక్కడ వున్న ఇద్దరు ముగ్గురు ప్రొడక్షన్ వాళ్ళు కూడా నవ్వేశారు. గౌతమ్‌వైపు చూడనుకూడా చూడకుండా గబగబా అసిస్టెంట్ డైరెక్టర్ దగ్గరకు వెళ్ళి తన డైలాగ్స్ ఇమ్మని అడిగింది ఇందు హీరోయిన్ సడన్‌గా తనదగ్గరకు వచ్చి డైలాగ్ ఇవ్వమని అడగటంతో తడబడ్డ మోహన్ సర్దుకొని, గబ గబా ఆరోజు తీయబోయే సీన్‌పేపర్ తీసి అందించాడు.

అవి తీసుకొని ఫ్యాన్ ప్రక్కగా అసిస్టెంట్ వేసిన కుర్చీలో కూర్చుని దీక్షగా సీన్ చదువుకొంటుంది ఇందు. హెయిర్ డ్రెస్సర్ విమల, ఇందు కుర్చీ వెనకచేరి నెమ్మదిగా పిన్స్‌తీసి కరల్స్ సరి చేస్తోంది.

ఓరగా ఇందువైపు చూసిన శ్రీహర్ష, గౌతమ్‌వైపు తిరిగి ఏమిటి విశేషం? అన్నట్లు చూశాడు. "ఏమీలేదు ఆరోగ్యం సరిగా లేనట్లుంది." అంటూ గబ గబా సెట్‌వైపు పరుగెడుతున్న గౌతమ్‌ను చూసిన శ్రీహర్షకు మొట్టమొదటి సారిగా అనుమానం కలిగింది.

సరే నెమ్మదిగా విషయం ఏమిటో గౌతమ్‌నుంచే రాబట్టొచ్చు లెమ్మని అప్పటికి మౌనం వహించాడు.

"షాట్ రెడీ హర్షా కమాన్, అంటూ రాబర్ట్ కెమేరా సరిచేసుకుంటూ పిలవడంతో హడావుడిగా సెట్‌లోకి ప్రవేశించాడు శ్రీహర్ష.

"రాదీ! నామాట విను. ఇప్పుడు ఎంతో తీయగా రంగుల హరివిల్లులా కనిపించే జీవితం, కొన్నాళ్ళకు అసలు స్వరూపాన్ని బయటవేసుకొని నీకు జీవితంపైనే విరక్తి కలిగిస్తుంది నా మాటమీద నమ్మకం

లేకపోతే కొన్నాళ్ళు ఆ జీవితాన్ని అనుభవించు కాదనను. కానీ, ఆ జీవితం కోసం నీ జీవితాన్ని సర్వనాశనం చేసుకోకు. ప్లీజ్!"

దీక్షగా శ్రీహర్ష క్లోజప్ షాట్‌లో చెబుతున్న డైలాగ్స్ వింటున్న ఇందు కళ్ళు చెమర్చాయి. హఠాత్తుగా కృష్ణ కళ్ళముందు మెదిలాడు. అప్రయత్నంగానే తనకు తెలీకుండానే కళ్ళవెంట ధారగా నీళ్ళు కారాయి.

అలా ఎంతసేపు వుందో తనకే తెలీదు.

శ్రీహర్ష వచ్చి ప్రక్కన కూర్చొని గ్లిజరిన్‌తో తడిచిన చెంపలు సరిచేసుకుంటూ, ఇందువైపు చూసి షాక్ తిన్నాడు.

"అరే! ఇందూ ఏమిటిది? ఎందుకలా అయిపోయావు? నా యాక్టింగ్ అంతగా ఆకట్టుకుందా నిన్ను" అన్నాడు కించెత్తు గర్వం పొంగ నూపింది అతని కంఠంలో

ఏం సమాధానం చెప్పాలో తెలీని ఇందునెమ్మదిగారాని నవ్వు పెదాల పైకి తెచ్చుకుంటూ తల వూపింది.

ఇంతలో షాట్ రెడీ అంటూ వచ్చాడు అసిస్టెంట్ డైరెక్టర్.

"అబ్బ! కొంత ఊపిరి తీసుకోనివయ్యా పెద్ద డైలాగ్ చెప్పించారు హీరోయిన్ కళ్ళవెంట నీళ్ళు తెప్పించాను చూశా. గ్లిజరిన్ లేకుండా" అంటూ శ్రీహర్ష నవ్వడం చూసి

"మీరు గ్లిజరిన్‌తోనే నటించారు కదండీ! ఆమాటకొస్తే ఇందు ప్రియగారు ఎప్పుడూ గ్లిజరిన్ వాడరు. మరి వారు ఏదైనా డైలాగ్ సెంటిమెంటల్‌గా కొట్టారంటే, ఆ చిత్రంచూసే ఆడా, మగా ఏకబిగిని ఏడ్చేస్తారు" అని కాకా పడుతున్న జర్నలిస్టు జనార్ధన్‌వైపు అనాసక్తంగా చూస్తూ పైకిలేచిన ఇందును అనుసరిస్తున్న శ్రీహర్షకు వాడి పని నేను పడతాను చూస్తుండండి అని కళ్ళతోనే అభయమిచ్చాడు మరో జర్నలిస్టు మహేశ్వర్.

"ఆల్ రైట్ గోపాల్! నువ్వన్నట్లు ఆ జీవితం నాకు విసుగని పించిన రోజున నిన్ను వెదుక్కుంటూ వస్తాను. కానీ ... కానీ అప్పటికి ఒక వేళ, వేళ మించిపోతే....నువ్వు నన్ను గురించి ఆలోచిస్తూ నీ జీవితాన్ని వృధాచేసుకోకు. నీ భవిష్యత్తును నా కోసం నువ్వు నరకం చేసు కోవడం నేను సహించలేను, గోపీ! మన ప్రేమ ఎంత పవిత్ర మైందో, మన స్నేహం కూడా అంతే పవిత్రమయింది, ఎట్టి పరిస్థితుల లోనూ స్నేహితుడిగా నిన్ను మరచిపోనని మనస్ఫూర్తిగా మాటిస్తున్నాను, చాలా?" అంటూ చిగురాకు పెదాలపై చిరునవ్వు చిందులాడుతుండగా కళ్ళనిండా నీళ్ళతో తన చేతిలో చేయి వేస్తున్న ముగ్ధమోహన మూర్తిని రెప్ప వాల్చడం మరచి చూస్తుండి పోయాడు శ్రీహర్ష.

కట్....కట్....అన్న గౌతమ్ మాటలతో ఈ లోకంలోకి వచ్చిన ఇందు నెమ్మదిగా "టేక్ ఓకేనా?" అంది.

"డబుల్ ఓకే. వెల్‌డన్ మైడియర్ కీపిట్ అప్" అంటూ ఆశీర్వదించాడు, రాబర్ట్ జాన్ కెమెరా యాంగిల్ సరిచూసుకుంటూ.

"అంత పెద్ద డైలాగ్ విత్ ఎమోషన్ ఫస్ట్‌టేక్‌లో ఓకె చేయడం మహా మహా వాళ్ళకే సాధ్యం కావడం లేదు. ఈరోజుల్లో వచ్చే ఆర్టిస్టు లకు వత్తులే సరిగ్గా పలకవు, పెద్ద డైలాగ్ ఉంటే మధ్య మధ్యలో కట్ చేసుకుంటూ తీసుకోవలసిందే. యు హావ్ డన్ యాన్ ఎక్సలెంట్ జాబ్ ఇందూ! వెరీగుడ్ కంగ్రాచులేషన్స్ కమాన్! మళ్ళీ షాట్ రెడీ అయ్యే సరికి టైమ్ అవుతుంది. పద అలా ఎ. సి రూమ్‌లో కూర్చుందాం కొంచెం సేపు. ఫ్రెష్‌గా వుంటుంది" అంటూ దారి తీసిన శ్రీహర్షను అనుసరిస్తున్న ఇందు వైపు చూస్తూ "మీది మరో క్లోజప్ షాట్ వుంది" అన్నాడు గౌతమ్.

మౌనంగా తన కుర్చీలో కూర్చుంది ఇందు.

"మీరు వెళ్ళండి ఈ షాట్ అయిన తర్వాత వస్తాను నేను" ఈ షాట్ అయిన తర్వాతే వెడదాం అంటూ కూర్చున్నాడు శ్రీహర్ష.

జర్నలిస్టు జనార్ధన్ నెమ్మదిగా కుర్చీ ఇందు దగ్గరగా జరుపుకోవడం చూసి

"ఏమిటి విశేషాలు?" అంది ఇందు తప్పనిసరిగా.

"మరేం లేదమ్మా! నిన్న నారాయణరావుగారు ఫోన్‌చేసి చెప్పారు మీరి రోజు షూటింగ్‌కు వస్తారనీ, కాశ్మీర్‌లో మీరు చేసిన మంచు విహారం గురించి, ముచ్చట్ల రూపంలో చక్కగా ఒక కథలా అల్లి వ్రాసి పంపమన్నారు. మంచులో తడిసినప్పటి మీ అనుభవాలూ, వగైరా కొద్దిగా చెప్పారంటే అలా అలా అల్లుకు పోతాను" అంటున్న జనార్ధన్ వైపు తిరిగి

"మంచులో తడిసిన తర్వాత అనుభవాలూ, అనుభూతులూ ఏంటయ్యా? ఒళ్ళంతా వల్లబడి పోయి. తనుకూడా ఓ మంచు ముక్కలా తయారయిపోతే....మాకు ప్రాణాలు పోతున్నాయన్నా మీ పత్రికలకు పబ్లిసిటీ కావాలి. నిజాలు అక్కరలేదు" అని సీరియస్‌గా అంటున్న శ్రీహర్ష వైపు చూసి ఫక్కున నవ్వింది ఇందు.

ఆమె తన మాటలకే నవ్విందని శ్రీహర్ష అనుకుంటే....తన మాటలకే నవ్విందని జనార్ధన్ అనుకున్నాడు.

అసలు విషయం పబ్లిసిటీ అంటే పడి చచ్చిపోతూ అనుక్షణం రిపోర్టర్ వాసునో, మహేశ్వర్‌నో ప్రక్కన చేర్చుకొని వాళ్ళతో డబ్బా కొట్టించుకొనే శ్రీహర్ష అలా పత్రికల వాళ్ళను అన్యాయంగా మీకు పబ్లిసిటీ కావాలి అనడం,ఇందుకు నవ్వు తెప్పించింది. తెలుగే సరిగ్గా రాని ఆ వాసు భాషను ఖూనీ చేస్తూ వ్రాసే వ్రాతలు అతని దృష్టిలో బ్రహ్మాండాలు.

మనిషికో బలహీనత:

ఈ ఫీల్డులో ప్రతిభ వున్నా లేకపోయినా నటీనటుల్ని పదికాలాల పాటు నిలబెట్టేది పబ్లిసిటీ. అందుకే ఒకవైపు కొందరు జర్నలిస్టుల ప్రవర్తన మరీ భరించలేనంత ఘోరంగా వున్నా వాళ్ళతో నవ్వుతూ నటించడం తప్పదు.

సినిమాలలో మాత్రం నటించాలని వచ్చిన ఇందుకు అప్పుడప్పుడూ నిజ జీవితంలో కూడా నటించవలసి రావడం భరించ లేనంత బాధగా వుంటోంది. అయినా తప్పదు. తను కావాలని కోరుకున్న పరిశ్రమ ఇది. మంచి చెడులను ఆకళింపు చేసుకోవడంతో పాటు అనుభవంలోకి వస్తున్న చేదు విజాల్ని దిగమింగి నవ్వక తప్పదు.

"ఏమిటి మేడమ్! కాశ్మీర్ లోయలో జరిగిన ఇన్సిడెంట్ జ్ఞాపకం చేసుకుంటున్నారా?" అంటున్న జనార్ధన్ వైపు కొరకొరా చూస్తూ

"ప్లీజ్! చాలా ఇంపార్టెంట్ సీన్ తీయాలి ఇప్పుడు ఇందుప్రియ మూడ్ చెడగొట్టవద్దు, తను అసలే బలహీనంగా వున్నారు. ఈవెనింగ్ ఇంటికెళ్ళండి. లేదా నారాయణరావుగారి నడిగితే డిటెయిల్స్ ఇస్తారు అంటున్న గౌతమ్ వైపు కళ్ళెత్తి చూసిన ఇందు కోపాన్ని దిగమ్రింగి

"మీరు అంకుల్ నడగండి మిస్టర్ జనార్ధన్" అంది

అలాగే మేడమ్ నారాయణరావుగారు కొన్ని డిటెయిల్స్ ఇప్పటికే ఇచ్చారనుకోండి మీరు ఆ చిత్రం కాన్సిల్ చేసుకో వల్సిన అవసరం ఏం వచ్చింది? ఆరోగ్యం సరిగ్గా లేకపోతే షూటింగ్ పోస్టుపోను చేసుకోవచ్చుగా!

ఇందుకంటే ముందుగా గౌతమ్ అందుకున్నాడు.

"ఆచిత్రంలో క్యారెక్టర్ ఇందుప్రియగారికి నచ్చలేదు. చిత్రం మొదట్లోనే ఆ విషయం చెప్పారు. కానీ వాళ్ళు హీరోకి ప్రామినెన్స్ వచ్చేట్లుగా తీయడానికి సిద్ధమౌతున్నారని తెలిసి మా అంకుల్, నేనూ కలిసి ఇందుప్రియగారిని ఆ పిక్చర్ కాన్సిల్ చేసుకోమని చెప్పాం. ఇప్పటికీ వివరాలు చాలా ఇంకేమైనా కావాలా?

"చాల్లాలండీ. ఇప్పటికి వివరాలు చాలు. వస్తాను. నమస్కారం" అంటూ తనకు కావల్సిన ఇన్‌ఫర్‌మేషన్ రాబట్టుకుని మెల్లగా జారుకున్నాడు జనార్ధన్.

"ఏమిటి? గౌతమ్! ఈరోజు చాలా కోపంగా వున్నావు? ఇంటి దగ్గర మా చెల్లాయితో పోట్లాడి వచ్చావేమిటి కొంపదీసి" అంటున్న శ్రీహర్ష వైపు నవ్వుతూ చూసి.

"అలాంటిదేం లేదు. వర్క్ మధ్యలో డిస్టర్బ్ చేస్తే చికాకుగా అనిపిస్తుంది. రేపా జనార్ధన్ నీ మీద అవాకులూ చవాకులూ వ్రాసేస్తే ఏం చేస్తావు?"

"వ్రాయనివ్వండి మంచో చెడో పబ్లిసిటీ పెరుగుతుంది. అది భవిష్యత్తుకు మంచిదేకదా!" అన్నాడు నవ్వుతూ.

"అబ్బ నీ రాజకీయం బావుందయ్యా. ఇంతకీ రాజు క్యారక్టర్ ఇందు క్యారెక్టర్ కంటే ముఖ్యమైందా? ఆ చిత్రంలో మరి టైటిల్ చూస్తే "ఇందుప్రియ" అని హీరోయిన్ ఓరియంటెడ్‌గా పెట్టారే.

"కథానాయకుడికి ఇంపార్టెన్స్ వున్న క్యారెక్టర్ అని తెలిసే నేను

ఒప్పుకొని వుండేవాడినే, పేరు చూసి కాల్‌షీట్స్ లేవని చెప్పాను. ఖర్మ ఆరోజు.

"ఇప్పుడు మట్టుకు ఏం కొంపలంటుకు పోయాయని మీరు ఒప్పుకుంటే మిమ్మల్నే పెట్టి తీయడానికి వాళ్ళకేమీ అభ్యంతరం వుండదు. ప్రియాదేవి ఆ కథ తను తీసుకుంటానని మొత్తం డబ్బు పేచేసి సెటిల్ చేసుకున్నారు. ఇప్పుడు వాళ్ళు, ఆసినిమా తీయాలంటే మీరు అర్జెంటుగా కాల్‌షీట్స్ ఇస్తున్నట్లు ప్రియాదేవిగారికి ఒక ఫోన్ కొడితే చాలు, నా దర్శకత్వంలో ఆమె తీయవచ్చు చిత్రం, ప్రయత్నించండి." అంటూ కెమెరావైపు వెళ్ళాడు గౌతమ్.

"సరే లేవయ్యా! నీ దర్శకత్వం ఎలాగూ వుంటుందనుకో. కానీ ఇందు చేస్తేనే ఆ క్యారెక్టర్‌కు కరెక్టుగా వుంటుందని కదా మొదట అనుకుంది. ఏం ఇందూ నేను హీరోగా చేసినా ఆ క్యారక్టర్ నువ్వుచేయవా?

"ప్రస్తుతం నేను మరేపిక్చర్ గురించీ ఆలోచించడం లేదండీ ఉన్న పిక్చర్స్ పూర్తయ్యేంతవరకూ వేరే పిక్చర్స్ ఏవీ ఒప్పుకోదలచుకోలేదు. ఈ పిక్చర్ ప్రియా ఆంటీ బాధ్యత తీసుకొని చేయమంటే తప్పకుండా చేస్తాను. బహుశా తను ఆ మాట అనకపోవచ్చు.

"ఆ బాధేదో నేను పడతాను నువ్వు ఊఁ అంటే ఆంటీని నేను ఒప్పిస్తాను. మనిద్దరి కాంబినేషన్ అంటే ఏరియావైజ్ కొనేవాళ్ళే కోకొల్లలుగా వస్తారు."

"రెడీ ఇందూ! కమాన్ ఫర్ క్లోజ్‌షాట్. అంటూ రాబర్ట్ పిలవడంతో శ్రీహర్షకేమీ సమాధానం చెప్పకుండానే కెమెరా ముందుకు వెళ్ళి తన పొజిషన్‌లో నిలబడింది ఇందు

రాబర్ట్ యాంగిల్ సరి చూసుకుంటూ లైటింగ్ ఫర్‌పెక్టుగా ఎరేంజ్ చేయించి "ఓ కే రెడీ, వన్ రిహార్సల్" అన్నాడు

ప్రక్కగా వచ్చిన గౌతమ్ "ఇందూ! మీరు ఇందాక గోపితో మాట్లాడుతుండగా చివరిలో యిచ్చిన ఎక్స్‌ప్రెషన్ కావాలి" అన్నాడు.

ఒక్కసారి ఆ డైలాగ్ మనసులోనే మననం చేసుకున్న ఇందు "ఓ. కే అయామ్ రెడీ సర్, రెడీ ఫర్ టేక్" అంది. ఓ. కే టేక్.

కళ్ళలో కన్నీరు తొణికిసలాడుతుండగా పెదాలపై చెరగని చిరునవ్వుతో "నిన్ను మరచిపోనని మనస్ఫూర్తిగా మాటిస్తున్నాను బావా!"

"వెరీగుడ్: కట్ ఓ కే" అని పెద్దగా అరిచాడు గౌతమ్. షాట్ పూర్తికాగానే శ్రీహర్షతో కలిసి ఏ. సి రూమ్‌వైపు వెళుతున్న ఇందుతో పాటు అసిస్టెంట్ జయకూడా బయలుదేరడం చూసి

"అబ్బ! ఇదెక్కడి అసిస్టెంట్ ఇందూ! ఒక్కక్షణం వదిలేలా లేదే" అంటున్న శ్రీహర్ష మాటలకు మెల్లగా నవ్వుతూ తమ రూమ్‌వైపు అడుగులు వేస్తున్న ఇందును ఆపుతూ

"కమ్ టు మై రూమ్ ఏసీ" అన్నాడు శ్రీహర్ష

"నో! కావాలంటే మీరే కొంచెంసేపు మా రూమ్‌లో కూర్చోండి" అంటున్న ఇందు మాటలు పూర్తికాకుండానే

"ఓ. కే. బాబా! చలో మీరూమ్‌లోనే కూర్చుందాం. ఇంకా నేనంటే భయం పోలేదన్నమాట. డోంట్ వర్రీ నావల్ల ఎప్పుడూ ఏ ప్రమాదం జరగదని మా బాబుమీద ప్రమాణంచేసి చెబుతున్నాను సరా?"

"ఛా! భయపడి రాననలేదు. ఏరూమ్ అయినా ఒక్కటేకదా మా రూమ్ దగ్గరలో వుందని ఇక్కడ కూర్చుందామన్నాను."

"థాంక్ గాడ్! ఇన్నాళ్ళకి నామీద నమ్మకం కలిగింది" అంటూ సోఫాలో కూర్చున్నాడు శ్రీహర్ష.

ఎదురుగా వున్న మరో సోఫాలో కూర్చుంది ఇందు. జయ బుట్టలోంచి నాలుగు బత్తాయిపండ్లు తీసుకొని బయటకు వెళ్ళింది, జ్యూస్ తీసుకురావడానికి.

* * *

నారాయణరావు ఆరోజు ఇందుకు ఫోన్ చేశాడు బయటినుంచి

"హల్లో! ఇందూ.... నేనమ్మా అంకుల్‌ను మాట్లాడుతున్నాను"

"హల్లో!అంకుల్ ఏవిటి విశేషం ప్రొద్దున్నేలేచి వెళ్ళిపోయారట"

"అవునమ్మా! అంతా నీ కోసమే! నీ పని మీదే వెళ్ళాను"

"నావని మీదా?"

"ఆహా! అక్షరాలా నీపని మీదే"

"ఏమిటో ఆ పని?"

"అలా అడుగు చెబుతాను వచ్చే నెలనుంచీ సింగపూర్‌లో తీయనున్న పెద్ద పిక్చర్‌లో నిన్ను హీరోయిన్‌గా బుక్ చేయించాను"

"నిజంగానా అంకుల్?" దాచుకుందామన్నా దాగలేదు. ఇందు మనసులోని ఆనందం.

"నిజమేరా! నీతో ప్రొద్దుటే అబద్ధం ఎందుకు చెబుతాను. ఈ పిక్చర్ పోకుండా వుండటంకోసం ఈఅంకుల్ ఎంత రాజకీయం నడిపాడో వింటే ఆశ్చర్యపోతావు"

"అంకుల్ ఇంటికి రండి ముందు. వివరంగా మాట్లాడదాం"

కాశ్మీర్ వెళ్ళివచ్చిన తర్వాత ఇందు అంత సంతోషంగా ఉత్సాహంగా మాట్లాడటం అదే ప్రథమం.

"లేదురా ఇందూ! ఇంకా కొన్నిపనులు చక్కబెట్టాలి. శ్రీవాణి, లత, ఉష, సుధ వాళ్ళంతా ఈ పిక్చర్‌లో ఛాన్సుకోసం పడరానిపాట్లు పడుతున్నారంటే నమ్ము. వాళ్ళందరిని కాదని నీకివ్వటానికి ఆ ప్రొడ్యూసర్లు సిద్ధమయ్యారంటే వాళ్ళకి ఏదో లాభం వుండాలికదా! "లాభమా? ఏమిటి అంకుల్? పోనీ మన రెమ్యునరేషన్ కొంత తగ్గిద్దాం." నారాయణరావు ఫక్కున నవ్విన నవ్వుకు ఇందు చెవులు అదిరిపోయాయి.

"పిచ్చిపిల్లా! ఫారెన్ లొకేషన్‌లో పిక్చర్ తీసేవాళ్ళు రెమ్యునరేషన్‌కు భయపడతారా? రెమ్యునరేషన్ ఇప్పుడు నువ్వు తీసుకుంటున్న దానికి డబుల్ పే చేస్తారు."

"మరి. మరి"

"మరేంలేదు....నువ్వు అంగారు పడకు. నీ అంకుల్ వుండగా నీకేంభయం? నేను సాయంత్రం వచ్చేటప్పుడు ప్రొడ్యూసర్ "పాపారావు" గారిని తీసుకొస్తాను. అగ్రిమెంట్ అప్పుడే చేసుకోవచ్చు అన్ని విషయాలు తర్వాత మాట్లాడతాను."

"సరే అంకుల్: హీరో ఎవరు?

"నీకెవరు కావాలి?"

"అదేవిటి అంకుల్ మనం ఎవర్ని కావాలంటే వాళ్ళను పెడతారేంటి?" చిన్నగా నవ్వింది ఇందు.

"అవునమ్మా! మనం ఎవర్ని పెట్టమంటే వాళ్ళనే పెడతారు. ఈ అంకుల్ కెపాసిటీ నీకింకా పూర్తిగా తెలియలేదు ముందు ముందు నువ్వే తెలుసుకుంటావు. ఇంతకీ నీ హీరోపేరు చెప్పలేదు నువ్వు!"

ఒక్కక్షణం మౌనం వహించింది ఇందు

"ఏవిటిరా ఆలోచన! ఎవరో త్వరగా చెప్పు"

కృష్ణ కృష్ణ అని మనసు అంటున్నా, పెదాలు

"శ్రీహర్ష" పేరును ఉచ్చరించాయి.

"శ్రీహర్షా వెరీగుడ్, మరీమంచిది. అతనైతే వాళ్ళకూ అభ్యంతరం వుండదు. పైగా ఇప్పటికే మీ యిద్దరి కాంబినేషన్‌లో తీసిన చిత్రాలన్నీ హిట్ అయ్యాయి. ఓ. కే నీ హీరో శ్రీహర్ష, నిశ్చింతగా వుండు. ఫోన్ పెట్టేశాడు నారాయణరావు.

నో....నో నాహీరో కృష్ణ: శ్రీహర్ష కాదు అని అరుస్తున్న మనసును జోకొట్టి, వెంటనే వసుధకు ఫోన్ చేసింది, శుభవార్త చెప్పడానికి.

"హల్లో వసూ! నీకో శుభవార్త ఏవిటో చెప్పుకో చూద్దాం!"

"ఊఁ! నువ్వు కృష్ణను పెళ్ళి చేసుకోబోతున్నావు"

"ఛీ! పో! నీకెప్పుడూ పెళ్ళిగోలే"

"మరి ఏమిటో శుభవార్త నువ్వు చెప్పకుండా నాకెలాతెలుస్తుందే"

"ఒక ఫారెన్ లొకేషన్‌లో చిత్రీకరించనున్న చిత్రంలో నన్ను హీరోయిన్‌గా బుక్‌చేయబోతున్నారు"

"ఓస్! ఇంతేకదా!"

"అదేంటే! నీకు సంతోషంగా లేదూ! మనం కలనైనా ఊహించని అందమైన సింగపూర్‌లో తీసే చిత్రంలో నటించబోతున్నానంటే అంత తేలిగ్గా కొట్టిపారేస్తావా!"

చిన్న బుచ్చుకున్నట్లు ధ్వనిస్తున్న ఇందు కంఠం విన్న వసుధ

"ఛా! జోక్ చేశానే నీ అభివృద్ధిని చూసి నేను సంతోషపడటం పోతే మరె వరు సంతోషిస్తారు. కాకపోతే నువ్వు కృష్ణను పెళ్ళి చేసుకోవడమనే వార్త నాకు వీటన్నిటినీ మించిన శుభవార్త! అందుకే నువ్వు శుభవార్త అనగానే అదే జ్ఞాపకం వచ్చింది.

ఫోన్ పెట్టేసింది ఇందు కోపంగా, మరో రెండు నిముషాల్లో ఫోన్ మ్రోగింది. విసురుగా రిసీవర్ తీసి చెవిదగ్గర పెట్టుకుంది.

"సారీ మేడమ్! ఇంకెప్పుడూ నీకు కోపం తెప్పించను. సాయంత్రం చక్కటి ఐస్‌క్రీం ఇప్పిస్తాను గానీ ఒక్కసారి నవ్వు తల్లీ! మా బంగారు కదూ" తీయగా మృదువుగా ధ్వనిస్తున్న వసుధ మాటలకు కిల కిలా నవ్వింది ఇందుప్రియ.

"ఊఁ! అలారా దారికి! ఏయ్‌మొదూ నువ్వు ఇప్పుడిక్కడికి వస్తావా రావా? నిన్న ఈ రోజంతా నాతో గడుపుతానని మాటిచ్చావు మరచి పోయావా?"

"నీకు షూటింగ్ లేదూ,"

"లేదు, ఉండాల్సిందే కాన్సిల్ అయింది మనకోసం"

"అయితే ఒక పని చెయ్. కారు తీసుకుని తిన్నగా ఇక్కడికి వచ్చేయ్. ఇద్దరం కలిసి ప్రియాదేవి ఆంటీ ఇంటికి వెళదాం, అన్నట్లు ఆంటీకి చెప్పావా?"

"లేదు వసూ యిప్పుడు చెపుతాను. ఇంత క్రితమే నారాయణరావు అంకుల్ ఫోన్ చేసి ఈవిషయం చెప్పారు. వెంటనే నీకు ఫోన్ చేశాను. వసూ! నారాయణరావు అంకుల్ కూతురిగా, నీ మీదకంటే నామీదే ఎక్కువ ప్రేమా, అభిమానం పెంచుకుంటున్నారనిపిస్తుంది. ఈ వయసులో కూడా ఎంత కష్టపడతారు. మా నాన్నగారికంటే, అన్నయ్య కంటే ఎక్కువ బాధ్యత తీసుకొని నాభవిష్యత్తుకు బంగారుబాటను పరుస్తున్నారు. ఆయనకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలను? అసలు నేను మద్రాసు రావడానికి ఇన్‌స్పిరేషన్ ఎవరో తెలుసా? అంకులే.... ఆయన మమ్మల్ని చూడటానికి మద్రాసునుంచి వచ్చినప్పుడల్లా యిక్కడి వాతావరణం గురించీ మద్రాసు గురించీ రంగుల ప్రపంచాన్ని మన ముందు సృష్టించేవారు. నువ్వుకూడా అంటుండేదానివి ఎన్నిమాటలైనా చెబుతారుకానీ, నన్నూ అమ్మనూ మద్రాసు తీసుకెళ్ళరేం నాన్నా!" అన్న పరిస్థితులూ బాగైన తర్వాత తీసుకెళతానమ్మా! నీకు మద్రాసు సంబంధమే చేస్తాను" అనేవారు. అన్నమాట నిలబెట్టుకున్నారు. నీకు మద్రాసు సంబంధం చేశారు.

ఆంటీని తీసుకొచ్చి ఇక్కడ కాపురం పెట్టారు.

నాకో అందమైన జీవితాన్ని అందించారు.

"అబ్బ! ఉపన్యాసం చెప్పి అలసిపోయింటావు కాసి కాస్త చల్లటినీళ్ళు తాగవే కోలుకుంటావు. ఇందులో నాన్న పెద్దగా చేసిందేముంది? నీ అదృష్టం బాగుంది నువ్వు మంచి నటివి కాగలిగావు. నీ అండతోనే నాన్న అమ్మను తీసుకురాగలిగారు. అంతకు ముందు ప్రొడక్షన్ మేనేజర్‌గా వచ్చే డబ్బు ఆయన ఖర్చులకే చాలేదికాదు నువ్వు హీరోయిన్ అయిన తర్వాత ఆయన పొజిషన్. ఆయన అల్లుడి పొజిషన్ కూడా మారింది. అసిస్టెంట్ డైరెక్టర్, డైరెక్టర్ కాగలిగారు, ప్రొడక్షన్ మేనేజర్ "ప్రొడక్షన్ కంట్రోలర్" కొన్నిచోట్ల సమర్పకుడిగా, నిర్మాతగా నాన్నగారి పదవులు కూడా మారాయి. అది నువ్వు వచ్చిన వేళావిశేషం అని నా నమ్మకం."

"ఓ. కే ఇంక ఆపుతల్లీ నీ దండకం, ఇప్పుడెవరైనా మన ఫోన్ల కోసం ట్రైచేస్తే వచ్చి వూరుకుంటారు ఇంత లాంగ్ హామరింగ్ ఎవ్వర్రా బాబూ? అని మరో అరగంటలో అక్కడ వుంటాను. ప్రియా ఆంటీకి స్వయంగా ఇంటికెళ్ళి చెబుదాం. ఓ. కే." అంటూ ఫోన్‌ని పెట్టేసింది ఇందుప్రియ.

* * *

ఇందుప్రియా వసుధా వెళ్ళేసరికి ప్రియాదేవి ఎవరితోనో ఫోన్‌లో సీరియస్‌గా మాట్లాడుతున్నదల్లా వీళ్ళను చూసి

"ఓ. కే. నేను తర్వాత మాట్లాడుతాను" అంటూ ఫోన్ పెట్టేసింది.

"రండమ్మా! ఏంటివ్వాళ స్నేహితురాళ్ళిద్దరూ జంటగా వచ్చారు చాలా సంతోషంగా కనిపిస్తున్నారు! ఏవిటి విశేషం" విశేషమే ఆంటీ నాకు ఒక కొత్త పిక్చర్‌లో నటించే అవకాశం వచ్చింది. ఆ పిక్చర్ సగభాగం షూటింగ్ సింగపూర్‌లో జరుగుతుందట.

"వెరీ గుడ్ సంతోషం! అయితే నువ్వు యాక్టింగ్ కంటిన్యూ చేయడానికే నిర్ణయించుకున్నావన్నమాట." ఇందు మౌనంగా తల దించుకుంది.

"ఓ. కే. నీ అభివృద్ధిని. సంతోషాన్ని కోరుకునే వాళ్ళలో నేను ప్రథమురాలినన్న సంగతి గుర్తుంచుకోమ్మా! వసుధచెప్పినట్లు నువ్వు ఇంక జీవితంలో సెటిల్ అయితే మంచిదని నా ఉద్దేశం. ఈ కీర్తి, ఈ ప్రతిష్ఠా, ఈ ఆనందాలూ శాశ్వతం కాదమ్మా!"

"అలా అనుకుంటే మనమే శాశ్వతం కాదాంటీ!" చిరుకోపం ధ్వనించింది ఇందు కంఠంలో. తను ఆత్మీయులనుకున్న వసుధా ఆంటీ యిద్దరూ కూడా ఎంతో శుభవార్త ముందుగా వీళ్ళకే చెప్పాలని యింట్లో ఎవ్వరికీ చెప్పకుండా వస్తే....వాళ్ళిచ్చిన సలహా ఒక్కటే కావడం. అదీ అసంతృప్తిగా. ఆశ్చర్యంగా కూడా అనిపించింది ఇందుకు ఇందు ముఖంలో నీలి నీడలు ఆక్రమించడాన్ని చూసిన ప్రియాదేవి.

"ఇందూ! సారీ నిన్ను హర్ట్ చేశానా? నిన్ను బాధపెట్టాలనే వుద్దేశ్యంతో నేనలా అనలేదమ్మా! నా అనుభవాలు, నేను ఈ రంగంలో పడ్డ బాధలు నాచేత ఆ మాటలనిపించాయి. ఎన్నో చేదు నిజాలు నాగుండెల్లో దాచుకొని, ఒకప్పుడు నన్ను బాధపెట్టిన వారందరిపై నాపగ సాధించటానికి నా జీవితాన్నే పణంగాపెట్టి ఈ నాటికి ఇంతటిదాన్ని కాగలిగినాను. ఒకనాడు నన్ను కనీసం సాటి మనిషిగా గుర్తించని వాళ్ళందరూ ఈ రోజు నా అడుగులకు మడుగు లొత్తుతున్నారంటే ఎందువల్ల నంటావు?"

